# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 1, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు


## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలి



16లో.. కలెక్టర్ పమేలా సత్పతి






# ఇక పంచాయతీ సమరం

- పాజిటివ్ కౌంటర్ వేయాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం
- సబ్ కమిటీకి అందజేయనున్న కులగణన నివేదిక
- ఫిబ్రవరి 5 తర్వాత స్పష్టత ఇవ్వనున్న ప్రభుత్వం
- గ్రామాల్లో రాజకీయ పక్షాల హడావుడి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సమాయత్తమవుతుంది. ఇప్పటికే ఎన్నికల నిర్వహణలో జాప్యం జరగడం తో పలువురు హైకోర్టును ఆశ్రయిం చారు. హైకోర్టులో 2023 మార్చిలో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాకలైంది. స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిం చడం లేదని పిటిషన్ దాఖలు కావడం తో హైకోర్టు సైతం మూడు వారాల్లో పాజిటివ్ కౌంటర్ వేయాలని ప్రభు త్వాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిం చక తప్పదు. ప్రభుత్వం కూడా ఈ మేరకు సమాయత్తమ వుతుంది. ఎన్నికలు ఎప్పటిలోగా నిర్వహిస్తారు, తేదీని వెల్లడించాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ తదుపరి విచా రణ మార్చి ఐదుకు వాయిదా వేసింది. దీంతో ప్రభుత్వం ఎన్నికల నిర్వహణపై ఫోకస్ పెట్టింది. ఫిబ్రవరి నెలాఖరు లోగా లేదా మార్చి మూడో వారంలో ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి.మార్చి 5 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 21 నుంచి 10వ తరగతి వార్షిక పరీక్షలు జరగనున్నాయి. పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యే లోపు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. ఈ క్రమంలోనే ఫిబ్రవరి 2న కుల గణన నివేదిక సబ్ కమిటీకి అందజేయనున్నారు. ఫిబ్రవరి 5న జరిగే క్యాబినెట్ సమావేశంలో ఉప సంఘం నివేదిక బీసీ రిజర్వేషన్ల పెంపు డేడికేటెడ్ కమిషన్ చేసిన సిఫార్సులపై చర్చించే అవకాశాలు కనిపిస్తున్నాయి.




2 లో..

## ప్రాణం తీసిన ఆన్లైన్ రమ్మీ



2లో..

### అప్పుల పాలై ప్రాణాలు తీసుకున్న యువకుడు

**శంకరపట్నం, ప్రభాతవార్త :** శంకరపట్నం మండలం గద్దపాక గ్రామానికి చెందిన భూష కార్తీక్ (25) ఆన్లైన్ రమ్మీ ఆడి ప్రాణాలు తీసుకున్నాడని ఎస్సై రవి తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. శంకరపట్నం మండలం గద్దపాక గ్రామానికి చెందిన భూష కార్తీకు ఆన్లైన్ రమ్మీ ఆడి డబ్బులు పోగొట్టుకున్నాడు దీంతో మనస్థాపానికి గురైన కార్తీక్ ఈనెల 28 న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు .గమనించిన స్నేహితులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో, జమ్మికుంట ఆసుపత్రికి తరలించారు అక్కడ మెరుగైన వైద్యం కోసం హనుమకొండలోని ప్రైవేట్ ..

## మధ్యాహ్నం భోజనం వికటించి విద్యార్థినులకు అస్వస్థత

**ధర్మపురి, ప్రభాతవార్త:** ధర్మపురి లోని ప్రభుత్వ మైనార్టీ గురుకుల కళాశాలలో గురువారం మధ్యాహ్నం భోజనం వికటించడంతో. ఐదుగురు విద్యార్థినులు అస్వస్థత గురయ్యారు. దాంతో చికిత్స కోసం గురువారం రాత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక మైనార్టీ గురుకుల పాఠశాలలో మధ్యాహ్న వేళలో ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ..

2 లో..



చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

# ఇక పంచాయతీ సమరం

**(మొదటి పేజీ తరువాయి..)**

మార్చి 5 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 21 నుంచి 10వ తరగతి వార్షిక పరీక్షలు జరగనున్నాయి. పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యే లోపు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. ఈ క్రమంలోనే ఫిబ్రవరి 2న కుల గణన నివేదిక సబ్ కమిటీకి అందజేయనున్నారు. ఫిబ్రవరి 5న జరిగే క్యాబినెట్ సమావేశంలో ఉప సంఘం నివేదిక బీసీ రిజర్వేషన్ల పెంపు డెడికేటెడ్ కమిషన్ చేసిన సిఫార్సులపై చర్చించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫిబ్రవరి 6 ,7 తేదీలలో అసెంబ్లీ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తీర్మానం చేసి కేంద్రానికి పంపించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా ఎంపీటీసీ స్థానాల డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశించింది. రెవెన్యూ మండలాల పరిధి స్థాయికి తగినట్లుగా మండల ప్రజా పరిషత్ ల పునర్విభజన చేపట్టాలని జిల్లా కలెక్టర్లకు పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారు. ఒక్కొక్క ఎంపీటీసీ స్థానంలో 3000 నుంచి 4 వేల మధ్య జనాభా ఉండేలా రూపకల్పన చేయాలని సూచించారు. 2011 జనాభా లెక్కలకు అనుగుణంగా ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానాలను కార్వింగ్ చేయాలని ఆదేశించారు. రెండు మూడు రోజుల్లో ఎంపీటీసీ స్థానాల ముసాయిదా ప్రచురించి ఫిబ్రవరి 3న తుది ప్రచురణ చేయాలని ఆదేశించారు. కొత్త జిల్లాల ప్రకారం జెడ్పిటిసిలు రెవెన్యూ మండలాలకు అనుగుణంగా ఎంపీటీసీల స్థానాలు పునర్విభజన ఉండాలని స్పష్టం చేశారు. మున్సిపాలిటీలలో గ్రామ పంచాయతీల విలీనం అయిన నేపథ్యంలో ఎంపిటిసి స్థానాలు ప్రభావితమైన చోట పక్కనే ఉన్న స్థానాలతో సర్దుబాటు చేయాలని లేని పక్షంలో కొత్త ఎంపీటీసీ స్థానాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఎంపీటీసీ స్థానాల డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభించారు. ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసింది. ఓటర్ల జాబితాలను విడుదల చేసింది. పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసింది. పోటీ చేసే సర్పంచులకు , వార్డు సభ్యులకు సంబంధించి గుర్తులను సిద్ధం చేసింది. బ్యాలెట్ పత్రాలను సిద్ధం చేసింది. ప్రభుత్వ అనుమతి కోసం ఎదురు చూస్తుంది. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తికావాల్సి ఉంది. మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో రిజర్వేషన్ల పెంపుపై చర్చించి నిర్ణయం తీసుకుంటారు. ఏది ఏమైనప్పటికీ స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడం ఖాయమైంది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలు జరుగుతుంది. ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తికాగానే స్థానిక సమరం ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ప్రాణం తీసిన ఆన్లైన్ రమ్మీ

మొదటి పేజీ తరువాయి..

ఆసుపత్రికి తరలించాలని సూచించారు. హనుమకొండలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు మృతుని తండ్రి శంకర్ శుక్రవారం కేశవపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు ఆన్లైన్ రమ్మీతో డబ్బులు పోగొట్టుకొని కార్తీక్ ఆత్మహత్య చేసుకున్నట్లు, మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొత్తపల్లి రవి తెలిపారు.

## మధ్యాహ్నం భోజనం వికటించి విద్యార్థినులకు అస్వస్థత.

మొదటి పేజీ తరువాయి..

సంవత్సరం విద్యార్థినులు భోజనం చేశారు. రాత్రి వేళలో ఐదుగురు విద్యార్థినులు వాంతులు చేసుకోవడంతో వారిని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. మధ్యాహ్నం భోజనంలో బియ్యాన్ని సరిగా ఉడికించకపోవడంతో కడుపునొప్పి తోపాటు వాంతులు అయ్యాయని సదరు విద్యార్థినులు తెలిపారు తెలిపారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆసుపత్రిని సందర్శించి విద్యార్థులను పరామర్శించారు. అలాగే వైద్యులతో మాట్లాడి, మెరుగైన చికిత్స కోసం జగిత్యాలకు తరలిస్తున్నట్లు తెలిపారు.

## పారమిత విద్యార్థుల అంతర్జాతీయ టెడ్ ప్రసంగం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

కరీంనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాల టెడ్ ఎడ్ క్లబ్ ప్రసంగాలు తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ లోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో ఘనంగా శుక్రవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి వాగేశ్వరి విద్యాసంస్థల జనరల్ సెక్రటరీ డా++ జి.శ్రీనివాస్ రెడ్డి, పారమిత విద్యాసంస్థల అధినేత డా++ఇ.ప్రసాద రావు ముఖ్య అతిథులుగా వచ్చి, జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పారమిత పాఠశాల నుండి ఆరుగురు విద్యార్థులు 8 వ తరగతికి చెందిన విద్యార్థులు పి.తను శ్రీ"శారీరక భాష", ఎ.స్నితిక "ఆలోచనలకు ఎప్పటికీ విశ్రాంతి లేదు" , సి.లాలిత్య"సమాచార గోప్యత", సయ్యద్ జక్వాన్ "కృత్రిమ మేధ", 9 వ తరగతికి చెందిన యస్.అక్షయసాయి"నృత్యం సమాజాన్ని ఎలా సానుకూలంగా ప్రభావితం చేస్తుంది", యం.అను శ్రీ"ఎంపిక చేసుకునే కళ" అనే అంశాలపై వారి యొక్క టెడ్ టాక్స్ ని అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో టెడ్ క్యురేటర్ కె. హన్మంతరావు, పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు అనూకర్ రావు, టి.యస్.వి.రమణ, వాగేశ్వరీ విద్యాసంస్థల డైరెక్టర్లు డి.శ్రీనివాస్ రెడ్డి, వి.వినోద్ , సి.హెచ్.ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ సి.హెచ్.శ్రీనివాస్ రావు, వివిధ విభాగాల అధిపతులు, ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ (గ్రాడ్యుయేట్స్) ఎమ్మెల్సీ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ని ఏఐసీసీ శుక్రవారం ప్రకటించింది.తనను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన కాంగ్రెస్ అధిష్ఠానంకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు...

## అంతర్జాతీయ కరాటే పోటీకి సాయి సంతోష్ ఎంపిక

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



ఫిబ్రవరి 1,2 తేదీలలో ముంబాయి లో ప్రియదర్శిని స్పోర్ట్స్ స్టేడియంలో నిర్వహించనున్న అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలకు హుజురాబాద్ బిబిఆర్ కరాటే అకాడమి కి చెందిన విద్యార్థి జూపాక సాయి సంతోష్ ఎంపికైనట్లు బివిఆర్ కరాటే అకాడమి జిల్లా అధ్యక్షులు బ్లాక్ బెల్ట్ భూసారపు బాపురావు తెలిపారు. ఈ పోటీలకు వివిధ దేశాలు, రాష్ట్రాల నుండి ఎంతో మంది కరాటే విద్యార్థులు హాజరు అవుతారని అన్నారు. అంతర్జాతీయ పోటీలకు సాయి సంతోష్ ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## మల్లికార్జున ఖర్గే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి

**కమలాపూర్, ప్రభాత వార్త:**

జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గంగలో స్నానాలు చేస్తే పాపాలు, దరిద్రం పోతదని వక్రీకరిస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని హిందుత్వ వాది, బిజెపి జిల్లా నాయకులు కట్కూరి అశోక్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. అన్యమతస్తుల తీర్థయాత్రలకు సబ్సిడీలు ఇచ్చినట్టు హిందూ యాత్రలకు ఎలాంటి సబ్సిడీలు లేవు, మా ఆచారాలు, యాత్రల వల్ల ప్రభుత్వాలకు ఎక్కువ మొత్తంలో ఆదాయం సమకూరుతుందని, తిరిగి మళ్లీ ప్రజలందరికి ప్రభుత్వాలు ప్రజలకు ఖర్చు చేస్తున్నాయి. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం మహా కుంభమేళాకు 5500 కోట్లు ఖర్చు చేస్తే కుంభమేళా జరిగే కేవలం 45 రోజులలో రూ. 25 వేల కోట్లు ప్రభుత్వ ఖజానాకు నేరుగా పెద్ద మొత్తంలో ఆదాయం వస్తుందని అధికారిక లెక్కలు చెబుతున్నాయి.

6 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ కుంభమేళా ద్వారా ఉపాధి దొరుకుతుంది. కుంభమేళా జరిగే ప్రయాగ రాజ్ ప్రాంతంలో ముందస్తుగా అక్కడ జరిగిన పనులకు గాను 45 వేల కుటుంబాలకు పని దొరికి ఉపాధి లభించింది. ఈ విధంగా కొన్ని వేల కుటుంబాలకు ఉపాధి దొరకడం వల్ల పేదరికం తగ్గుతుందని అన్నారు. మల్లికార్జున ఖర్గే బేషరతుగా హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంలోని శివాలయంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా రామిడి శ్రీధర్ మాట్లాడుతూ మా మాత వాసవి ఆత్మ రోజున పేదలకు దుప్పట్లు, తదితర వస్తువులను ప్రతిసారి దానం చేయడం లో భాగంగా వీణవంక గ్రామంలో నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. వికెసిస్సి జమ్మికుంట మూడు క్లబ్బుల ఆధ్వర్యంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా శ్రీ శివాలయం వీణవంకలో వాసవి మాత అభిషేకం, అర్చన, ఒడి బియ్యం, పారాయణం, అను కార్యక్రమాలు నిర్వహించు కోవడమైనదని, ఇందులో భాగంగా పేదలకు దుప్పట్ల పంపిణీ చేయడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా ఆర్పి అయిత రమాదేవి, జెర్పీ రామిడి శ్రీధర్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు హరిబాబు, స్వాతి, అయిత శ్రీనివాస్, పున్నం, సాంబమూర్తి, నాగన్న, రమేష్, శ్రీనివాస్, వేణు, రాజు, విజయ లక్ష్మి, రవి, లాస్య, మాధవి, వెంకన్న, విశ్వం వర్క్ సుధాకర్, వాసవి క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.సి.సి బుక్ ఆవిష్కరించిన మాజీ ఎంపీ కెప్టెన్

**హుజురాబాద్ టౌన్ ప్రభాత వార్త:**

హుజురాబాద్ మండలం సింగాపూర్ లో శుక్రవారం కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్.సి.సి అధికారి, మేజర్ డాక్టర్ రాజేంద్ర కుమార్ కళ్యం రచించిన ఎన్.సి.సి కాడేట్ రాక్సర్ పుస్తకాన్ని శుక్రవారం మాజీ ఎంపి, కిట్స్ చైర్మన్ కెప్టెన్ లక్ష్మి కాంతరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కిట్స్ కాలేజీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే వి. సతీష్ బాబు, డైరెక్టర్, డాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## చెరకు పంటలలో ఉత్తమ యాజమాన్య పద్ధతుల మీద రైతులతో శాస్త్రవేత్తల చర్చా ఘోషి

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

జిల్లా ఏరువాక కేంద్రం కరీంనగర్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం బోయినిపల్లి మండల కేంద్రంలో చెరకు పంటలలో ఉత్తమ యాజమాన్య పద్ధతుల మీద రైతులతో శాస్త్రవేత్తల చర్చా ఘోష్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ కోఆర్డినేటర్ డా.కె. మదన్ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తూ ప్రస్తుత రైతులు పంట మార్పిడిలో భాగంగా చెరకు పంటను సాగు చేసుకుంటే లాభమని వివరించారు. తదుపరి ప్రాంతీయ చెరకు, వరి పరిశోధన స్థానం నుండి విచ్చేసిన శాస్త్రవేత్తలు డా. రాకేష్ చెరకులో ఉన్న మేలైన రకాలు, వాటి గుణ గణాలను వివరిస్తూ చెరకు మొలక, మోడెం తోటల్లో ఆచరించాల్సిన పద్ధతులు, విత్తనోత్పత్తిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. తరువాత డా. కృష్ణ చైతన్య చెరకు పంటలకు అనువైన నేలలు, ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు. తదుపరి డా. సాయి చరణ్ చెరకు పంటలలో వచ్చు పురుగులు, తెగుళ్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ డా.కె. మదన్ మోహన్ రెడ్డి, శాస్త్రవేత్త డా.ఏం. రాజేంద్ర ప్రసాద్, ప్రాంతీయ చెరకు, వరి పరిశోధన స్థానం, రుద్రూరు శాస్త్రవేత్తలు డా. కృష్ణ చైతన్య, డా. రాకేష్, డా. సాయి చరణ్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ భేగం, సహాయ వ్యవసాయ సహ సంచాలకులు రామారావు, మండల వ్యవసాధికారి ప్రణీత, చెరకు సాగు చేసే రైతులు, ఇతర రైతులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ కార్ డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సదానందం, గౌరవ అధ్యక్షులుగా గండే శ్రీనివాస్, గౌరవ సలహాదారులుగా ప్రతాప శ్రీనివాస్, వెంకటస్వామి, ఉపాధ్యక్షులుగా కొలిపాక సాయిరాం, కొండూరి కిరణ్, కార్యదర్శిగా కందుల స్వామి పటేల్, కోశాధికారులుగా మైస కరుణాకర్, ఆకుల విక్రమ్, కార్యవర్గ సభ్యులుగా కోలే బాబు, తుపాకుల శరత్, ఆకుల తిరుపతి, నాగరాజు, బాపు రాజు, చింత శ్రీనివాస్, ఎర్ర వంశీ, మొలుగురి భాస్కర్, సంపత్, సదానందం, దండబోయిన నాగరాజు, గడ్డం విశాల్, పప్పు రాజు, బోద వెంకటేష్, చిట్టిమల్ల రాజు, శ్యామ్, బండ రమేష్ లను ఎన్నుకున్నట్లు అధ్యక్షులు మైస సదానందం తెలిపారు.

## మహిళలు ఆర్థికంగా బలోపేతం చెందాలి

**నర్సంపేట, జనవరి 31, ప్రభాతవార్త**

మహిళలు ఆర్థికంగా బలోపేతం చెందినప్పుడే ఆ కుటుంబాలు ఆర్థిక పురోగతి సాధించవచ్చని అడిషనల్ కలెక్టర్ ప్రత్యేకాధికారి రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం పట్టణంలోని శాంతి సమాఖ్య అధ్యక్షురాలు ముస్కు నీరజ ఆధ్వర్యంలో శాంతి సమాఖ్య భవనంలో జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు సొంతంగా ఆర్థిక వ్యాపార వేత్తలుగా ఎదగాలని, ఒక రకమైన వ్యాపారాలు కాకుండా కొత్తగా ఆలోచించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చేలా వ్యాపారాలు చేపట్టాలని చిన్న చిన్న టీ స్టాల్స్ ప్రజల అభిరుచికి అనుగుణంగా వ్యాపార మెళకువలు నేర్చుకొని వ్యాపారం ప్రారంభించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్స్, టీస్టాల్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు.

# ఏ యుద్ధంలో జరగనంత ప్రాణ నష్టం రోడ్డు ప్రమాదాలతో జరుగుతుంది

**-రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:




ఏ యుద్ధంలో జరగనంత ప్రాణ నష్టం మన నిర్లక్ష్యం వల్ల రోడ్డు ప్రమాదాలతో జరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్ భద్రత మాసోత్సవాల ముగింపు సందర్భంగా పెద్దపల్లి పట్టణ కేంద్రం లో హెల్మెట్ అవగాహన హెల్మెట్ ర్యాలీ మరియు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంకు రామగుండం పోలీస్ కమీషనర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదటగా పెద్దపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణ నుండి ఏర్పాటు చేసిన హెల్మెట్ అవగాహన ర్యాలీని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ, సబ్ జడ్జి స్వప్నరాణి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించినారు. ర్యాలీ పోలీస్ స్టేషన్ నుండి జెండా, మసీద్, అమర్ నగర్, అయ్యప్ప జంక్షన్‌ల మీదుగా నందన గార్డెన్స్ వరకు కొనసాగించారు. అనంతరం నందన గార్డెన్స్‌లో ఆటో, లారీ, వ్యాన్, కార్ డ్రైవర్‌లకు, విద్యార్థిని, విద్యార్థులకు రోడ్ భద్రతపై అవగాహన సదస్సులో భాగంగా మొదట డ్రైవర్‌లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. వారికి అవసరమైన కళ్ల జోళ్ళను ఉచితంగా ఐఎంఎ పెద్దపల్లి వారి సహకారంతో అందజేస్తామని తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు, రవాణా శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోడ్ భద్రతకు సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించి ప్రతి పాఠశాల, కళాశాలలలో ఏర్పాటు చేసి ఇంకా అవగాహన పెరిగే విధంగా చేయాలని సూచించారు. అనంతరం ట్రాఫిక్ అవగాహన సదస్సును జ్యోతి ప్రజ్వలనా చేసి కార్యక్రమం ప్రారంభించారు. హెల్మెట్ ర్యాలీ నిర్వహించె సమయంలో చాలా మంది వాహనదారులు, కుటుంబ సభ్యులతో పరిమితికి మించి వెళుతు 90శాతం మంది హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం గమనించడం జరిగింది అని అన్నారు. రోడ్డు భద్రత భద్రతలో వాహనదారుల నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వారితో పాటు ఇతరులకు కూడా ప్రమాదం జరిగే అవకాశం ఎక్కువ ఉందని, అటువంటి వారి పట్ల ఉదాసీనంగా వ్యవహరించ వద్దని, కఠిన వైఖరితో ఉండాలని, చట్టాన్ని గౌరవించి నియమాలు పాటించిన వారికే సహకారం అందించాలని తెలియజేశారు. రోడ్డు భద్రత పాటించకూడా, ర్యాష్ డ్రైవింగ్, ట్రిబుల్ డ్రైవింగ్, రాంగ్ రూట్ వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఇప్పటివరకు ఎటువంటి ప్రమాదాలు లేకుండా వాహనాలు నడిపిన డ్రైవర్లను ఘనంగా సన్మానించారు. కేశోరం సిమెంట్ ఫ్యాక్టరీ వారి సహాయంతో మున్సిపల్ కార్మికులకు, పాత్రికేయులకు హెల్మెట్‌లను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ పెద్దపల్లి చేతన, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ, సబ్ జడ్జి స్వప్నరాణి, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రాజు, పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, రామగుండం ట్రాఫిక్ ఏసీపీ జానీ నర్సింహులు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, సీఐ ప్రవీణ్ కుమార్, జిల్లా రవాణా అధికారి రంగా రావు తదితరులున్నారు.

## రైలు ఢీకొని బీహార్ వ్యక్తి మృతి

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల రైల్వే స్టేషన్లో ప్లాట్ఫారం దాటుతుండగా రైలు ఢీకొని బీహార్ వ్యక్తి మృతి వివరాల్లోకి వెళ్తే మాహతో సంతోష్ తండ్రి గర్నా గ్రామం రాంపాడు, ఖతిహార్, బీహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి ఓదెల రైల్వే స్టేషన్లో సుమారు సాయంత్రం 4 గంటల సమయంలో రైల్వే ప్లాట్ఫారం దాటుతుండగా రప్తి సాగర్ ఎక్స్ప్రెస్ ఢి కొనడంతో మరణించాడని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపినారు.

## గౌతమి నగర్ లో దొంగతనం

**తాళాలు పగలగొట్టి 15 లక్షలు ఎత్తుకెళ్లిన దుండగులు**

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఎన్టిపిసి పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌతమి నగర్ ప్రాంతాల్లో దొంగతనం చోటుచేసుకుంది .తాళాలు పగలగొట్టి దొంగలు రూ.15 లక్షలు మాయం చేసినట్లు బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా గౌతమీనగర్ లో నివాసముండే ఇనుగంటి రామ్మోహన్ రావు సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి . తన భార్యని చికిత్సా నిమిత్తం హైదరాబాద్కి తీసుకవెళ్లి తిరిగి ... వచ్చి చూసేసరికి తన ఇంటి డోర్గేకి ఉన్న తాళం పగలగొట్టబడి ఉండడంతో అనుమానం వచ్చి లోపలికి వెళ్లి చూడగా ఇంట్లో దాచుకున్న నగదు రూ.15,20,000/ ఎవరో గుర్తుతెలియని దొంగలు నగదు దొంగిలించుకొని వెళ్లినారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్.ఉదయ్ కిరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉద్యమ కవి గద్దర్ జయంతి వేడుకలు

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలం పోత్కాపల్లి గ్రామంలో ఉద్యమ కవి గద్దర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులను మరియు విద్యార్థులను ఎంతగానో ఉత్తేజపరిచి ఒక్కతాటిపైకి తెచ్చి తెలంగాణ ఉద్యమానికి ఊపిరి అయిన గద్దర్ అన్న జయంతి సందర్భంగా శుక్రవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరపున కొవ్వొత్తులు వెలిగించి ఉద్యమ అభివందనాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ డాక్టర్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి వేయిగండ్ల తిరుపతి చర్లపల్లి సురేష్ కాంతాల సమ్మిరెడ్డి డాక్టర్ మేకల శ్రీనివాస్ మాచర్ల రవీందర్ గౌడ్ పలకల నరసింహారెడ్డి పలకల రత్నాకర్ రెడ్డి ఉడుత రాజయ్య రాగిడి విలాస్ రెడ్డి వంగల రాజిరెడ్డి వేయిగండ్ల మహేష్ పెద్దలు సమ్మయ్య పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పురుగుల మందు సేవించి యువకుడు మృతి

ప్రభాతవార్త ఎలిగేడు:



ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన గోశిక అంజయ్య 29 అనే యువకుడు బుధవారం రాత్రి పురుగుల మందు సేవించగా కుటుంబ సభ్యులు గుర్తించి కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ రెడ్డి తెలిపారు ఎస్సై కథనం ప్రకారం మృతుడు మద్యానికి బానిసై ఎవరితో మాట్లాడకుండా ఒంటరిగా బాధపడుతుండేవాడని డబ్బుల కోసం ఇంట్లో గొడవ పడుతున్నాడని రోహిణి పౌల్ట్రీ ఫామ్ లో పని పెట్టించిన త్రాగడం మానుకోక మందు తాగి మద్యం మత్తులో పురుగుల మందు త్రాగగా కుటుంబ సభ్యులు గుర్తించి కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు మృతుడి సోదరుడు గోశిక శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మెడల్స్ సాధించిన ఆర్ఐ సంపత్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



కరీంనగర్‌లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో కాళేశ్వరం జోన్ తరుపున ప్రాతినిధ్యం వహించిన రామగుండం పోలీస్ కమీషనరేట్‌లో ఆర్ఐ ఎంటిఓగా పని చేస్తున్న సంపత్ రాష్ట్రస్థాయి అర్చరీలోని రికార్వ్ విభాగంలో ఒక సిల్వర్, రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఆల్ ఇండియా పోలీస్ అర్చరీ టీంకి ఈ సందర్భంగా ఆయన ఎంపికయ్యారు. ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించిన ఆర్ఐ ఎంటిఓ సంపత్‌ని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అభినందించారు.

## ఉపాధి హామీ ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలి

చందుర్తి,జనవరి 31: ప్రభాతవార్త :

జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు సక్రమంగా జీతాలు చెల్లించాలని మండల ఉపాధి హామీ ఉద్యోగులు అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపీడీవో ప్రదీప్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నెలలుగా జీతాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఉపాధి హామీలో పనిచేస్తున్న, ఇంజనీరింగ్ కన్సల్టెన్సీలు, కంప్యూటర్ ఆపరేటర్లు, క్షేత్ర సహాయకులు ఇతర సిబ్బందికి మూడు నెలలుగా వేతనం రావడంలేదని అన్నారు. దీంతో నిత్యవసర సరుకులు కొనుగోలు చేయలేక, ఈఎంఐలు చెల్లించలేక, పిల్లల పాఠశాల ఫీజులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు కోసం సెలవులు లేకున్నా నిరంతరం పని చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి గతంలో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. మంత్రి సీతక్క పేస్కేల్ ఇస్తున్నట్లు ప్రకటించి నేటికీ అమలు చేయడం లేదని వాపోయారు. పెండింగ్ జీతాలను చెల్లించి ఆదుకోవాలని అన్నారు.

# నేరాలు-దారుణాలు

## దొంగతనం చేసిన వ్యక్తి రిమాండ్‌కు తరలింపు

ఎల్లారెడ్డిపేట జనవరి 31 ప్రభాతవార్త :

ఎల్లారెడ్డిపేట గ్రామ శివారులో మడేలయ్య స్వామి ఆలయం వద్ద వ్యవసాయ విద్యుత్ వైర్ ను చోరీ చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించామని ఎస్సై రమాకాంత్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం రజక కులానికి చెందిన మడేల్ అయ్యా స్వామి ఆలయం వద్ద ఆలయానికి మంచినీటి కోసం కుల సంఘ సభ్యులు 8000 రూపాయల ఖర్చు చేసి 100 గజాల విద్యుత్ వైర్లు అమర్చారు. ఈనెల 8వ తారీఖున ఎవరో గుర్తుతెలియ వ్యక్తులు చోరీ చేశారని ఆలయ చైర్మన్ దీటి నరసయ్య ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తులో భాగంగా ఎల్లారెడ్డిపేట లోని రెండవ బైపాస్ లో వాహన తనిఖీలు చేస్తుండగా గంభీరావుపేట మండలం గజ సింగవరం రాజరాజేశ్వర కాలనీకి గ్రామానికి చెందిన శివరాత్రి శ్రీనివాస్ అనే వ్యక్తి విద్యుత్ వైర్ తో విద్యుత్ వైర్ తో పట్టుపడ్డాడు. అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా ఎల్లారెడ్డిపేట గ్రామ మడేలయ్య స్వామి ఆలయం వద్ద చోరీ చేశారని ఒప్పుకున్నాడు. కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## ఆన్లైన్ రమ్మీ ఆడి అప్పుల పాలై ప్రాణాలు తీసుకున్న యువకుడు

శంకరపట్నం, ప్రభాతవార్త:



శంకరపట్నం మండలం గద్దపాక గ్రామానికి చెందిన భూష కార్తీక్ (25) ఆన్లైన్ రమ్మీ ఆడి ప్రాణాలు తీసుకున్నాడని ఎస్సై రవి తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. శంకరపట్నం మండలం గద్దపాక గ్రామానికి చెందిన భూష కార్తీకు ఆన్లైన్ రమ్మీ ఆడి డబ్బులు పోగొట్టుకున్నాడు దీంతో మనస్థాపానికి గురైన కార్తీక్ ఈనెల 28 న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు . గమనించిన స్నేహితులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో, జమ్మికుంట ఆసుపత్రికి తరలించారు అక్కడ మెరుగైన వైద్యం కోసం హనుమకొండలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. హనుమకొండలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు మృతుని తండ్రి శంకర్ శుక్రవారం కేశవపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశాడు ఆన్లైన్ రమ్మీతో డబ్బులు పోగొట్టుకొని కార్తీక్ ఆత్మహత్య చేసుకున్నట్లు, మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొత్తపల్లి రవి తెలిపారు.

## ఉరి వేసుకుని వృద్ధురాలు మృతి

ప్రభాతవార్త కాల్వ శ్రీరాంపూర్:

కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన ఐరవేణి రమక్క (90) వృద్ధురాలు తాడుతో ఉరివేసుకొని మృతి చెందినట్లు స్థానిక ఎస్సై వెంకటేష్ తెలిపారు ఎస్సై కథనం ప్రకారం మృతురాలు షుగర్ మోస తో చాలా రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఎన్ని మందులు వాడినా తగ్గకపోవడంతో మనస్థాపానికి గురై గురువారం వారి కుటుంబ సభ్యులు జావత్రాగించి పొలం పనులకు వెళ్లగా తాడుతో ఉరి వేసుకుని మృతి అందినట్లు తెలిపారు మృతురాలు కుమారుడు ఐరవేణి ఓదెలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## ఘనంగా చౌడలమ్మ విగ్రహ ప్రతిష్టాపన

చందుర్తి జనవరి 31 ప్రభాతవార్త:



చందుర్తి మండలంలోని ఆశిరెడ్డిపల్లి అనుబంధ గ్రామమైన గొల్లపల్లి లో శుక్రవారం శ్రీకృష్ణ యాదవ సంఘం పాలకవర్గం ఆధ్వర్యంలో నూతనంగా నెలకొల్పిన యాదవుల కులదైవమైన శ్రీ చౌడలమ్మ తల్లి,పోతలింగన్న విగ్రహ ప్రతిష్ట హోమం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.. గ్రామ ప్రజలందరూ పాల్గొని వేద పండితులచే అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం బొజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బొజ్జ గంగయ్య,బొజ్జ మల్లేశం,బొజ్జ రాములు,బొజ్జ రాజయ్య, బొజ్జ చిన్న రాములు,బొజ్జ అనిల్,బోల్లు గంగరాజు, బొజ్జదేవరాజు,బొంగు తిరుపతి,గంగరాములు, గణేష్,శేఖర్,సీను,వంశీ గణేష్,రాజు మల్లన్న యూత్ సభ్యులు,శ్రీ కృష్ణ యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా గద్దర్ 77వ జయంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త:



ప్రజల గుండెచప్పుడు గద్దర్ అని, ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిలో నిలుస్తాడని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు అన్నారు. గద్దర్ 77 జయంతి సందర్భంగా శుక్రవారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గద్దర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గద్దర్ ప్రజల హక్కుల కోసం పోరాటం చేశారని అన్నారు. ఆయన పాట తూటా లాగా మలిచి ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేశారన్నారు. నిస్వార్థంగా ప్రజా సమస్యలపై గళం విప్పారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆయనను కొంతమంది మనువాదులు , మతోన్మాదులు పలు విమర్శలు చేయడం సరికాదన్నారు. ఆయనకు అవార్డుల గురించి మాట్లాడే అర్హత మనువాదులకు లేదని తెలిపారు. గద్దర్ను అవమానించే విధంగా మాట్లాడేవారికి రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, రాస భూమయ్య, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, కోశాధికారి భూపల్లి నగేష్, మాల సంఘ అధ్యక్షుడు పొట్ట లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు గోరుమంతల సత్తయ్య, ప్రధాన కార్యదర్శి బలిజ సంతోష్ కుమార్, కోశాధికారి సామల వేణుగోపాల్, సహాయ కార్యదర్శి కండ్లే మైకల్, కార్యవర్గ సభ్యులు ఎడ్ల ప్రభాకర్, చంటి చంద్రబాబు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ వాగ్గేయకారుడు గద్దర్ జయంతి వేడుకలు

కథలాపూర్, ప్రభాతవార్త:



ప్రపంచ వాగ్గేయకారుడు, తాత్వికవేత్త ప్రజాయుద్ధ నౌక గద్దర్ జయంతి ఉత్సవాలు కథలాపూర్ మండల కేంద్రంలో ప్రజాగాయకులు బత్తుల నరేష్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్దర్ సామాజిక న్యాయం కోసం, అణగారిన ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాటం చేసారన్నారు. పొడుస్తున్న పొద్దుమీద పోరు తెలంగాణమా కోట్లాది ప్రాణమా రాటు తెలంగాణ ఉధ్యమానికి ఊపిరి పోసిన మహోన్నతమైన వ్యక్తి గద్దర్ అని, కొంత మంది మతాన్యత వాదులు గద్దర్ గురించి అవహేళనగా మాట్లాడుతూ గద్దర్ కు అవార్డులు ఇవ్వొద్దని మాట్లాడడం సరికాదు అన్నారు. ఈ కార్యక్రమంతో ప్రజానాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల పట్టివేత

కోరుట్ల, ప్రభాతవార్త:



మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలో ఈరోజున 17,18,19, వార్డులలో ( 14 )వీధి కుక్కలను పట్టుకున్నారు. పలు వార్డు లో పట్టుకున్న కుక్కల్ని ఎనిమల్ కేర్ సెంటర్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్, మరియు సానిటరీ జవాన్లు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోరుట్ల పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షుడు మోటూరి రాజు అధ్యక్షతన అర్చకులు పాలెపు శర్మ వైదిక నిర్వహణలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని రంగురంగుల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ముందుగా పుణ్యాహవాచనం గణపతి పూజ, హోమం, అనంతరం అమ్మ వారి ఉత్సవ విగ్రహానికి ఫల పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలు కుంకుమ పూజ, వాసవి మాత పారాయణం చేశారు. ఈ సందర్భంగా వాసవి సీనియర్ సిటిజన్ క్లబ్, వాసవి క్లబ్ గ్రేటర్ ఆధ్వర్యంలో అధ్యక్షులు పడిగేల శ్రీనివాస్ అమ్మవారికి ఒడి బియ్యం, పట్టు వస్త్రాలను భక్తి మేళాలతో ఉరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చారు. కొత్తపెల్లి భాస్కర్, డా. సంపత్ కుమార్ ఉత్సవానికి అన్నదాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు, ముక్క రాము, సంఘ కార్యదర్శి బుడికె శ్రీకాంత్, కోశాధికారి నీలి సంతోష్, వాసవి క్లబ్ ఎలిమిల్ల మనోజ్, ఎల్లంకి కృష్ణ, సంఘ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీడీ వర్కర్స్ ఫెడరేషన్ కమిటీకి నూతన నాయకత్వం ఎన్నిక

కోరుట్ల, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ కమిటీ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర రెండవ మహాసభలు జనవరి 31న రెండు రోజులపాటు కోరుట్లలో జరుగగా రెండవ రోజు సి ప్రభాకర్ భవన్ లో ముందుగా ఏఐటీయూసీ సీనియర్ నాయకులు బీడీ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎండి మోలానా అరుణ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ మహాసభలలో నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్ తొలి రోజున బీడీ పరిశ్రమపై జిఎస్టి పన్నులను పెంచవద్దని బీడీ కార్మికులకు కనీస పెన్షన్ 5000 రూపాయలు పెంచాలని పిఎం ఆవాస్ యోజన పథకం ద్వారా అరులైన బీడీ కార్మికులకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని బీడీ కార్మిక సంక్షేమ నిధి ద్వారా అందిస్తున్న పథకాలు యధావిధిగా కొనసాగించాలన్నారు. అనంతరం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోగా తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా ఎండి మోలానా, రాష్ట్ర అధ్యక్షులుగా బి. గోవర్ధన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సుతారి రాములు, ఉపాధ్యక్షులుగా కొక్కుల శాంత, కెవి అనసూయ, కె గోదావరి, సహాయ కార్యదర్శులుగా బత్తిని సదానందం ఎస్ భానుచందర్ తీరునారి లక్ష్మణ్ కోశాధికారిగా ఎండి ముక్రం కార్యవర్గ సభ్యులుగా కడారి రాములు అజ్జ వేణు తోట బిక్షపతి వై ఓమయ్య ఎండి కాసిం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## బాధితులను పట్టించుకోకపోవడం దురదృష్టకరం

### ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణిలో మారుపేరు కలిగిన కార్మికుల డిపెండెంట్లకు స్వంత పేరుతో ప్రత్యేక కేసుగా పరిగణనలోకి తీసుకుని ఉద్యోగాలు ఇవ్వాలని దాదాపు 500మందికి పైగా కార్మికుల పిల్లలు ఉద్యమాలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం పట్టించుకోకపోవడం దురదృష్టకరమని ఫ్యాట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ పేర్కొన్నారు. సింగరేణిలో మారుపేర్ల బాధితులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మారుపేరు కలిగిన కార్మికుల డిపెండెంట్లకు ఏ ఉద్యమం చేసిన వారికి ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ పక్షాన తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. మారుపేరు కల్గిన కార్మికుల డిపెండెంట్లకు మద్దతు తెలిపి వారితో కలిసి ఆందోళన కార్యక్రమాలతోపాటు కోల్ బెల్ట్ ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వన్కటైమ్ సెటిల్మెంట్ కింద పరిష్కరిస్తే 500 మందికి పైగా కుటుంబాల్లో వెలుగు నిండుతుందని తెలిపారు. సింగరేణి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే ఐఆర్పిఎం,వెల్ఫేర్ వింగ్లతో సమీక్షిస్తే ఇలాంటి కార్మికుల సమస్య పరిష్కరించవచ్చని, అయినా విచారణను విజిలెన్స్‌కు ఇవ్వడం సరికాదని, మెడికల్ అన్ఫిట్ అయిన నాటి నుంచి కార్మికుడికి సగం జీతం ఇవ్వాలని, యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడంతోపాటు అలియాస్ అంశాన్ని త్వరగా పరిష్కరించకపోతే ఆందోళనలు తప్పవని దినేష్ హెచ్చరించారు.

# కోరుట్ల వార్త



## ఘనంగా వడ్డేర ఓబన్న విగ్రహావిష్కరణ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామంలో వడ్డేర ఓబన్న విగ్రహాన్ని ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబన్న గారు సంచార జాతి వడ్డెర కులానికి చెందిన వారని, బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్న సమయంలో, రేనాటి పాలేగాళ్లకు, కుంఫనీకి తవర విషయంలో ప్రారంభమైన ఘర్షణలు, క్రమేపీ సాయుధ పోరాటాలుగా మారాయన్నారు. ఈ భీకర పోరులో, సైన్యాధ్యక్షుడిగా వడ్డే ఓబన్న పోషించిన వీరోచిత పాత్రను, చరిత్రలో తక్కువ చేయడం, అత్యంత దురదృష్టకరమన్నారు. భయం ఎరుగని వడ్డెర్లు, బోయలు, చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని, సమర్ధవంతంగా నడిపించి, దట్టమైన నల్లమల అడవుల్లో సైతం, కుంఫనీ సైన్యాన్ని ఊచకోత కోసి ఉరుకులు పెట్టించడంలో ముఖ్య పాత్ర పోషించిన వీరుడు వడ్డే ఓబన్న కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్

భీమారం, ప్రభాతవార్త:



భీమరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ విద్యార్థులతో కార్యక్రమం నిర్వహించారు. ఈ పోటీలో పదవ తరగతి చదువుతున్న గంప రుష్విత మండల స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించింది. ప్రథమ స్థానంలో నిలిచిన రుషిత ను పాఠశాల యాజమాన్యం, గ్రామస్తులు అభినందించారు

## చెట్టే మనిషికి ప్రాణవాయువు

మెట్పల్లి అర్బన్ ప్రభాతవార్త:

వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ శుక్రవారం నేషనల్ హైవే రోడ్డులో ఆర్డిఓ ఆఫీస్ ముందర మరియు ఆఫీస్ లోపల గుల్ మోర్, సరస్వతి మొక్కలు, టేకోమా మొక్కలు నాటి నీరు పట్టడం జరిగింది మరియు హరితహారం సిబ్బంది ద్వారా ఫిటింగ్ చేస్తూ సాసరింగ్ చేయడం జరిగింది కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు మొక్కలకు నీరు పోయవలెనని పిచ్చి గడ్డిని ఎప్పటికప్పుడు తొలగిస్తూ చెట్లను కటింగ్ చేస్తూ సర్వ సుందరంగా తీర్చిదిద్దాలని సిబ్బందికి ఆదేశించారు ప్రతి ఒక్కరు ఇంటి లోపల ఖాళీ స్థలంలో మొక్కలు నాటి ఆ మొక్కలకు ప్రతిరోజు నీరు పోయాలని తెలిపినారు అవి మనకు ఆక్సిజన్ ను ఇస్తాయని తెలిపారు జగిత్యాల జిల్లాలోని మెట్పల్లి మున్సిపాలిటీ పచ్చదనంగా తీర్చిదిద్దుతామని తెలిపినారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం, అశోక్, నరేష్ హరితహారం సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జిల్లాలో పని చేస్తున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి శుక్రవారం జిల్లా లో ఏర్పాటు చేసిన ఫైరింగ్ రేంజ్ నందు ఫైరింగ్ శిక్షణ ఇచ్చి ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించడం జరిగింది. వార్షిక శిక్షణలో భాగంగా జిల్లాలో పని చేస్తున్న సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ సందర్శించి సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణ ను పర్యవేక్షించారు. అనంతరం ఎస్పీ కూడా ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ కూడా అధునాతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడం తో పాటుగా అన్ని రకాల ఆయుధ పరిజ్ఞానం కూడా కలిగి ఉండాలని, సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ శిక్షణలో నేర్పించిన మెలకువలను శ్రద్ధతో అభ్యసించి సమయానుకూలంగా శాంతిభద్రతలు పరిరక్షణకు ఉపయోగించాలని అన్నారు. ఫైరింగ్ లోఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులను సిబ్బందిని ఎస్పీ అభినదించారు. ఈ శిక్షణలో డీఎస్పీలు రఘు చందర్, రాములు, రంగ రెడ్డి, ఆర్ఐ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ కిరణ్ కుమార్, వేణు సి.ఐ లు ఎస్.ఐ లు రిజర్వ్ ఎస్సై లు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బంజరు భూములు ఉన్న రైతులకు సోలార్ ప్యాంట్ ఏర్పాటుతో ఆదాయం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం రూరల్ గ్రామ రైతులు ఆర్థికంగా పరిపుష్టం కావడానికి తమ బంజరు భూములు వ్యవసాయానికి అనుకూలంగా లేని భూముల్లో సౌర శక్తిని ఉత్పత్తి చేసి ఆదాయాన్ని పొందవచ్చని జగిత్యాల సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇ.సాలియా నాయక్ స్పష్టం చేసారు టిజి రెడ్కో రైతులు అర్హతగల లబ్దిదారుల నుండి సోలార్ ప్లాంట్ పెట్టుకోవడానికి ఆసక్తి గల రైతులు 4000 మెగావాట్స్ సోలార్ ప్లాంట్లు రైతుల బంజరు భూముల్లో ఏర్పాటు చేసుకోవచ్చని రైతు భూమి లీజు ఒప్పందం ద్వారా 500 కేవీ నుండి 2 మెగావాట్స్ వరకు ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవచ్చని ఒక మెగావాట్ సౌర విద్యుత్ ప్లాంటు ఏర్పాటు చేసుకోవడానికి 3.5 నుండి 4 ఎకరాల భూమి అవసరం ఉంటుంది అని తెలిపారు టీజీ ఎస్పీడీసీఎల్ తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (టి.జి.ఇ.ఆర్.సి) నిర్ణయించిన టారిఫ్ ప్రకారం ఉత్పత్తి చేయబడిన విద్యుత్తును కొనుగోలు చేస్తుందని బంజరు భూములు వ్యవసాయానికి అనుకూలంగా లేని భూములను ఆదాయ వనరులుగా మార్చుకొని 25 సంవత్సరముల పాటు రైతులు నిలకడైన ఆదాయం పొందవచ్చని తెలిపారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవలని ఆసక్తిగల రైతులు పూర్తి వివరాల కోసం డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. టిజిఆర్ఈడిసిఓ.తెలంగాణ. జిఓవి. ఇన్ వెబ్ సైట్ ద్వారా సంప్రదించాలని దరఖాస్తు చివరి తేదీ 22 ఫిబ్రవరి 2025 ప్రకటించారు.

# ఒక్క గుంట కూడా ఎండనివ్వం

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



ఉమ్మడి కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలో ఒక్క మడి కూడా ఆరనివ్వమని ప్రతి రైతుకు చివరి మడి వరకు సాగు నీరు అందిస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. శుక్రవారం కొడిమ్యాల మైసమ్మ చెరువు నుండి పోతారం రిజర్వాయర్ కు పంపులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ ఒక్క ఎకరం కూడా నీళ్లు లేకుండా ఎండిపోవడం చొప్పదండి నియోజకవర్గంలో జరుగదని నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డితో ప్రత్యేక సమీక్ష నిర్వహించి రైతులు నీళ్ల కోసం ఎదిరిచూడకముందే నీళ్లు అందిస్తున్నామని తెలిపారు. గతంలో రైతులు రోడ్లు ఎక్కి ధర్నాలు చేస్తే తప్ప సాగు నీరు రాలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి, నాయకులు గుడి మల్లికార్జున్ రెడ్డి, పిడుగు ప్రభాకర్ రెడ్డి, ముత్యం శంకర్, చంద్రమోహన్ రెడ్డి, గాజుల అజయ్, గోల్కొండ రాజు, జలంధర్, లక్ష్మారెడ్డి, వడ్లకొండ హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గ్రామ సమన్వయ కమిటీ సమావేశం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం రూరల్ గ్రామాలు మోర పెల్లి అనంతరం గుట్రాజ్ పల్లె కల్లెడ గ్రామాలలో గ్రామ సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన మోసపూరిత హామీలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కష్టపడి పని చేయాలని అన్నారు కార్యకర్తలకు ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ వెన్నంటి ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో రూరల్ మండల పార్టీ అధ్యక్షులు ఆనందరావు సీనియర్ నాయకులు గంగారెడ్డి కమలాకర్ రావు మోరపెల్లి అనంతరం గుట్రజ్ పల్లి కల్లెడ బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు మహిళలు పాల్గొన్నారు



# ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న బొగ శ్రావణి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కొండ లక్ష్మణ్ రూరల్ గ్రామం తకల్లపల్లిలో గల కెఎల్ గ్రూప్ ఇండస్ట్రీలో శుక్రవారం రోజున ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం హోమ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజక వర్గం ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్ రమేష్ మనోజు వడ్లూరి హరీష్ తదితరులు పాల్గొన్నారు

# మండలంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన

ప్రభాతవార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో పలు గ్రామాలలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ శుక్రవారం రోజున ఆకస్మిక పర్యటన చేసి తనీకి చేశారు. మండల పర్యటనలో భాగంగా మంగేల గ్రామంలోని గిరిజన ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. పాఠశాలలో తరగతి గదులను పడక బెడ్లను వంటశాలలను, స్టోర్ రూమ్ లో తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న ఫుడ్ ప్రొవిజన్స్ ని మెనూని పరిశీలించారు. నాణ్యమైన బియ్యం ముడి సరుకులు అందిస్తున్నారని అలాగే నూతన డైట్ మెనూ ప్రకారం భోజనం రోజువారి విద్యార్థులకు అందిస్తున్నరని అదే మాదిరి మెనూ నిత్యం పాటించాలని ఉపాధ్యా యులను సూచించారు. పాఠశాల ఆవరణలోని డ్రైనేజీ సమస్యను పాఠశాల ఉపాధ్యాయురాలు మాలతి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా కలెక్టర్ కావాల్సి న మరమ్మత్తులు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పాఠశాల పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని టాయిలెట్లను శానిటేషన్ చేయించాలని విద్యార్థులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని పాఠశాల నిర్వహణలో కానీ భోజన ఏర్పాట్లలో కానీ ఎలాంటి నిర్లక్షయం వహించరాదని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం బీర్పూర్ మండల కేంద్రంలోని పల్లె దావకాన సబ్ సెంటర్ ని ఆర్డీవో తో కలిసి తనిఖీ చేసి రిజిస్టార్ రికార్డును ఫార్మసీ మం దులను పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ మధుసూదన్, జిల్లా విద్యాధికారి రాము, ఎమ్మార్వో ముంతాజ్ బుద్ధిన్, ఎంపీడీవో లచ్చాలు, గిర్ధవర్ శ్రీనివాస్, రాహుల్, కార్యదర్శి రవి, ఆశ్రమ పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు మాలతి, మెడికల్ సిబ్బంది సూపర్వైజర్ కిషోర్, ఎం ఎల్ హెచ్ పి శిరీష, ఏఎన్ఎం కళావతి, మరియు వైద్య సిబ్బంది పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల వార్త

# ప్రతీ కుటుంబానికి మహిళే వెన్నెముక

తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జీవితంలో ఏర్పరచుకున్న లక్ష్యాలను ఎదుర్కొన్న సమస్యలని తాము సాధించిన విజయాలను సాధించుకోవడనికి ఒక వేదిక ఉపయోగప డుతుందని తాజా మాజీ మున్సి పల్ చైర్ పర్స న్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని విరుపక్షీ గార్డెన్స్ లో ఆడవారికి ఆదివారం సెలవు కార్యక్రమాన్ని జగిత్యాల సిటీ కేబుల్ అధినేత టీవీ సూర్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాజీ మున్సి పల్ చైర్ పర్స న్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ..ప్రతీ కుటుంబానికి మహిళే వెన్నెముఖ. మహిళా మణులు వారి కుటుంబాలకు చేదోడు వాడోడుగా నిలబడటానికి వారిని బలోపేతం చేయడానికి నా వంతు పాత్ర నేను నిర్వర్తిస్తున్నాను మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని , సమాజంలో మార్పు రావాలంటే మహిళలు ఒక ప్రణాళికా బద్ధమైన కార్యచరణతో ముందుకెళ్లాలన్నారు. ప్రతీ నిమిషం స్త్రీని గౌరవించినప్పుడే నవ సమాజం రూపం దాలుస్తుంది. మహిళ ఒక తల్లిగా, చెల్లిగా, భార్యగా, ఉద్యోగిగా బహుముఖ పాత్రలు పోషిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల్ సిటీ కేబుల్ అధినేత టీవీ సూర్యం, శృతి, జబర్దస్త్ వినోదిని, నరేష్, శ్రీనివాస్, రామకృష్ణ, గుండేటి రాజు, సత్యం, శశి, ఉషారాణి, రేణుక, కోటగిరి మంగ, విద్యార్థులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఉద్యమ నాయకులపై అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలి

-రైతు నాయకుల డిమాండ్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ గ్రామం లక్ష్మీపూర్ చెందిన రైతు ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం పై రైతులు తెలిపిన శాంతియుత నిరసనలకు అక్రమ కేసులు పెట్టి తిప్పలు పెడుతుంది అని పసుపు బోర్డ్ పసుపుకు మద్దతు ధర ప్రకటించాలని మక్కలు కొనుగోలు చేయాలని చక్కెర ఫ్యాక్టరీ తెరవాలని తెలిపిన నిరసనలో రైతులపై అప్పటి ప్రభుత్వం రైతు ఉద్యమలకు సంబంధించిన వారిపై కక్ష పూర్వకంగా అక్రమ కేసులు నమోదు చేసింది అప్పుడు రైతు ఉద్యమంలో కలిసి పనిచేసిన ప్రస్తుత అధికార పార్టీకి చెందిన నాయకులు గత ప్రభుత్వం మాదిరిగానే రైతులను విస్మరించడం బాధాకరమని రైతు నాయకులు గోస వెలిబుచ్చారు ఇప్పటికైనా ప్రజా పాలన రైతు శ్రేయస్సు కోరే ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి వర్గం రైతులపై దృష్టిసారించి రైతు ఉద్యమ నాయకుల పై గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను వెంటనే ప్రభుత్వం ఎత్తివేయాలని ఈ సందర్భంగా రైతు నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో రైతు ఐక్యవేదిక నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి కోడిపెల్లి గోపాల్ రెడ్డి మారు మురళీధర్ రెడ్డి బందెల మల్లయ్య వేముల కర్ణాకర్ రెడ్డి మహేందర్ రెడ్డి కొమిరెడ్డి లింగారెడ్డి అన్నాడి జలపతి రెడ్డి ఏలేటి శంకర్ రెడ్డి మహిపాల్ రైతులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం

## కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు కృష్ణారావు

మెట్‌పల్లి ప్రభాతవార్త:



బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కి, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ,ప్రజల భవిష్యత్తు అగాధంలోకి నెట్టి, అవినీతి పునాదులపై ఫామ్ హౌస్ లు నిర్మించుకున్న కల్వకుంట్ల కుటుంబం .. కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం సిగ్గుచేటని కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు.పట్టణంలోని జువ్వాడి భవన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2014లో తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ అధికారంలోకి వస్తే మొట్టమొదటి ముఖ్యమంత్రిగా దళితున్నే చేస్తానని హామీ ఇచ్చి, దళితులను దగా చేసిన కల్వకుంట్ల కుటుంబం , ఆ రోజు నుంచి మోసాలను ప్రారంభించి దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారు.అలాగే నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి, నిరుద్యోగులను మోసం చేశారు. ముఖ్యంగా తెలంగాణ ప్రజలు పోరాటం చేసిందే నీళ్ల ,నిధులు, నియామకాల కోసం అని, ఉద్యోగ కల్పనంతా కేవలం కల్వకుంట్ల కుటుంబమే ఉద్యోగాలు కల్పించుకున్నదని ,అందులో భాగంగానే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఎమ్మెల్యే అయిన తర్వాత,కోరుట్ల ఎమ్మెల్యే టికెట్ తనయుడికి ఇప్పించుకున్నాడని ఎద్దేవా చేశారు. కాలేశ్వరం ప్రాజెక్టు పేరు చెప్పి కల్వకుంట్ల కుటుంబం లక్ష కోట్లు దోచుకున్నదని అందులో మీ తండ్రి కూడా 100 కోట్ల కాంట్రాక్టు చేసి ప్రాజెక్టు కూలిపోవడానికి మీ కల్వకుంట్ల కుటుంబమే కారణమని లక్ష కోట్లు దోచుకున్నారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అమ్ముకున్నాడని కల్వకుంట్ల విద్యాసాగర్ రావును కెసిఆర్ ఎందుకు సస్పెండ్ చేశారు, ప్రజల ముందు చెప్పగలవా? ఎమ్మెల్యే సంజయ్ అని నిలదీశారు. నియోజకవర్గంలో గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం స్థాపించినటువంటి ముత్యంపేట నిజాం చక్కెర ఫ్యాక్టరీని మూసి వేయించిన ఘనత మీ కల్వకుంట్ల కుటుంబానిదని.. మీరేనా రైతుల గురించి మాట్లాడేది, హామీల గురించి మాట్లాడేది అని అన్నారు. మెట్పల్లి ఖాదీ గ్రామ ఉద్యోగ ప్రతిస్టాన్ అధ్యక్షుడిగా మీ తండ్రి కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఖాదీ బోర్డు కు సంబంధించిన భూములు, పూదూరు కిసాన్ నగర్ తదితర ప్రాంతాల్లో అక్రమాలకు పాల్పడి కారు చౌకగా అమ్ముకుని కమిషన్లు దండుకున్న కుటుంబం మీదని, మీరా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల గురించి మాట్లాడేది అని కృష్ణారావు నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ గత శాసనసభ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించినటువంటి హామీలన్నీ కూడా ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేశామని, అలాగే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ కూడా ఇస్తున్నామని, రుణమాఫీ కూడా చేశామని త్వరలో మిగతా రుణాలను కూడా ప్రభుత్వం మాఫీ చేసి చూపిస్తుందని జువ్వాడి కృష్ణారావు అన్నారు . తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు మీ కుటుంబ ఆర్థిక స్థితిగతులు ఏమిటి, ఈరోజు మీ కుటుంబ ఆర్థిక స్థితిగతులు ఏమిటి ఇన్ని ఆస్తులు ఏ విధంగా వచ్చాయని ఇన్ని ఫామ్ హౌస్ లు ఏ విధంగా నిర్మించుకున్నారని కృష్ణారావు నిలదిశారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి యామ రాజయ్య మార్గం గంగాధర్, తుమ్మనపల్లి రాంప్రసాద్, వెంకట్ రెడ్డి, పూదారి నర్సాగౌడ్, మాజీ జెడ్పిటిసి కొంతం రాజం, మైనార్టీ అధ్యక్షులు ముఖీమ్, బత్తుల భరత్, గాజా రాజారెడ్డి, దేవుళ్ళ పెల్లి శంకర్, రాజగోపాల్ ,బుర్ర మహేందర్, సూరి రమేష్, లింగారెడ్డి, నాగేష్, మల్లికార్జున్, రామానుజన్ పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## ఘనంగా ప్రజా యుద్ధ నౌక గద్దర్ జయంతి ఉత్సవాలు

కథలాపూర్ ప్రభాతవార్త జనవరి 31:



ప్రపంచ వాగ్గేయకారుడు తాత్వికవేత్త ప్రజాయుద్ధనవు గద్దర్ జయంతి ఉత్స వాలు శుక్రవారం కథలాపూర్ మండల కేంద్రంలో ప్రజా గాయకులు బత్తుల నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు గద్దర్ సామాజిక న్యాయం కోసం అన్నగారిన ప్రజల ఆత్మగౌరవం కోసం అణిచివేత దోపిడి బానిసత్వం వెట్టిచాకిరి నిర్మూలన కోసం తన ఆటపాట మాట ద్వారా ప్రజలను చైతన్య వంతం చేసిన వ్యక్తి గద్దర్ భారత ప్రజల సాంస్కృతిక ఆటపాటలకు చైతన్యం కలిగించిన వ్యక్తిగా గత 50 సంవత్సరాలు అనేక రూపాలలో ప్రతి ఉద్యమాలకు ఊపిరి పోసిన వ్యక్తి గద్దర్ అని ఆయన అన్నారు పొడుస్తున్న పొద్దు మీద పోరు తెలంగాణమా కోట్లాది ప్రాణమా అంటూ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన మహోన్నతమైన వ్యక్తి గద్దర్ కొంతమంది మతోన్మాద వాదులు గద్దర్ గురించి అవహేళనగా మాట్లాడుతూ గద్దర్ కు అవార్డులు ఇవ్వం అని మాట్లాడడం జరుగుతుంది కానీ భారతదేశంలో కోట్ల మంది హృదయాలలో సుస్థిర స్థానం ఉన్న వ్యక్తి గద్దర్ గురించి అనుచిత వాక్యాలు చేస్తే సహించేది లేదు అలాగే అటువంటి వారికి తగిన గుణపాఠం చెబుతాం అంటూ ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ప్రజా నాయకులు అలీబాబా ప్రశాంత్ కోట శంకర్ జంగం నరేష్ బోడ నాగరాజు అంబటి రాధాకృష్ణ సాగర్ జ్యోతి బాబు ప్రేమేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు గోస ప్రభుత్వాలకు పట్టదా

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



గత ప్రభుత్వ హయాంలో రైతులు చేపట్టిన శాంతియుత నిరసనలకు అక్రమ కేసులు పెట్టి తిప్పలు పెడుతుందని,రైతు గోస ప్రభుత్వాలకు కనబడడం లేదని రైతు నాయకులు శుక్రవారం మెట్పల్లి కోర్టు ఆవరణలో అన్నారు. పసుపు బోర్డ్, పసుపుకు మద్దతు ధర , మక్కలు కొనాలని , చక్కెర ఫ్యాక్టరీ తెరవాలని తెలిపిన నిరసనలో రైతులపై అప్పటి ప్రభుత్వం రైతు ఉద్యమాలకు సంబంధించిన వారిపై కక్ష పూర్వకంగా అక్రమ కేసులు నమోదు చేసిందని, అప్పుడు రైతు ఉద్యమంలో కలిసి పనిచేసిన ప్రస్తుత అధికార పార్టీకి చెందిన నాయకులు గత ప్రభుత్వం మాదిరిగానే రైతులను విస్మరించడం బాధాకరమని రైతు నాయకులు తమ గోడు వెలిబుచ్చారు. ఇకనైనా ప్రజాపాలన, రైతు శ్రేయస్సు కోరే ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి వర్గం రైతులపై దృష్టిసారించి రైతు ఉద్యమ నాయకుల పై గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను వెంటనే ప్రభుత్వం ఎత్తివేయాలని రైతు నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో రైతు ఐక్యవేదిక నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి,కోడిపెల్లి గోపాల్ రెడ్డి,మారు మురళీధర్ రెడ్డి,బందెల మల్లయ్య,వేముల కర్ణాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి , కొమిరెడ్డి లింగారెడ్డి,అన్నాడి జలపతి రెడ్డి, ఏలేటి శంకర్ రెడ్డి, మహిపాల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలు పాటించాలి

ఆర్డీవో శ్రీనివాస్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



ఆర్టీసీ డ్రైవర్ ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలు పాటించాలని మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ అన్నారు.మెటుపల్లి ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ దేవరాజ్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్స వాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైవర్ లు రోడ్డు భద్రత ,ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలు నివారించాలని పేర్కొన్నారు. డిపో మేనేజర్ దేవరాజ్ మాట్లాడుతూ.. ప్రతి డ్రైవర్ విధి నిర్వహణలో భాగంగా బాధ్యతగా విధులు నిర్వహించాలని, మన డిపోను జీరో పర్సెంట్ యాక్సిడెంట్ ఫ్రీ డిపో గా తీర్చిదిద్దాలని కోరారు. డాక్టర్ రాజా రత్నాకర్ మాట్లాడుతూ.. ప్రతి డ్రైవర్ ఎలాంటి ఒత్తిడి లేకుండా మానసిక ప్రశాంతత, ఏకాగ్రతతో డ్యూటీ చేసినట్లయితే తప్పకుండా ప్రమాదాలు లేకుండా డ్రైవింగ్ చేయవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది ప్రమీల, పవన్,రెడ్డి, శేఖర్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గద్దర్ జయంతి వేడుకలు

మల్లాపూర్,ప్రభాతవార్త:



మండలంలోని వేంపల్లి గ్రామంలో గద్దర్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి అచ్చ శ్రీను ఆధ్వర్యంలో అంబెడ్కర్ విగ్రహం వద్ద గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ జలపతి రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పోతు శేఖర్, పీషర్మెన్ మండల అధ్యక్షుడు రొడ్డ రాజు, సంద కాశిరెడ్డి పాల్గొన్నారు.

## వైభవంగా వాసవి మాతా ఆత్మార్పణ దినోత్సవం

మెట్ పల్లి టౌన్/మల్లాపూర్:

ప్రభాతవార్త :పట్టణం లో గల వాసవి కన్యకాపరమేశ్వరి,మల్లాపూర్ మండల కేంద్రంలో వాసవి మాత ఆలయాల్లో శుక్రవారం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్స వం ఆర్యవైశ్య సంఘము మెట్పల్లి, మల్లాపూర్ అధ్యక్షులు మైలరపు రాంబాబు,చౌడారపు శ్రీనివాస్ ల ఆద్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ల్నిబద్రి హాజరవగా.. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకం కుంకుమ పూజ ,అష్టోత్తరాలు, నవగ్రహ పూజ ,పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. పురోహితులు భాస్కర శర్మ, విదిమోళి శర్మ, బాలకృష్ణ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమలు నిర్వహించబడ్డాయి.అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దొంతుల లక్ష్మీనారాయణ, కొత్త నవీన్, బండారి ప్రసాద్, చాడ చందు ,కోట కిరణ్, చకినం కేదార్నాథ్ ,చిట్టి మిల్లి శ్రీనివాస్, రేగళ్ల సాయి, ఆమెటీ సందీప్, శివ శ్రీనివాస్, శివరామ కిషన్, మేడి రాకేష్ ,అశ్విని కుమార్, మేడి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పసుపు రైతులు దళారులు నమ్మి మోసపోవద్దు

## ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త:



వ్యవసాయ మార్కెట్ కమిటీ మెట్పల్లి మార్కెట్ యార్డులో వ్యాపారస్తులు పసుపు కొనుగోలను ట్రేడర్లు, ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్ శుక్రవారం ప్రారంభించినారు. అనంతరం చైర్మన్ కూన గోవర్ధన్ మాట్లాడుతూ పచ్చి పసుపు తీసుకురాకుండా ఎండిన పసుపు వ్యవసాయ మార్కెట్ కు తీసుకువచ్చి గిట్టుబాటు ధరకు అమ్మి లబ్ధి పొందాలని దళారులను నమ్మి మోసపోవద్దని వ్యవసాయ మార్కెట్లో ప్రతి రైతుకు భరోస ఉంటుందని ప్రతి రైతు వ్యవసాయ మార్కెట్లో అమ్మి లాభాలు పొందాలని అన్నారు. పసుపు కొనుగోలు ధర కాడిరకం పసుపు 12666.వేల రూపాయలు గోలరకం పసుపు 10666. వేల రూపాయలు చూర రకం పసుపు 10122 . వేల రూపాయల ధర పుల్లూరి రాములు ట్రేడర్స్ వారు కొనుగోలు చేశారు . కార్యక్రమంలో కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి డైరెక్టర్లు పుల్లూరి నవీన్ కుమార్ ,సంగు గంగాధర్, కటిపల్లి అనంతరెడ్డి వ్యాపారస్తులు జెట్టి లింగం మహజన్ నర్సింలు,సామ బుచ్చయ్య, పుల్లూరి రాములు ,ఎలిమి రవి, పుప్పాల చిన్న అంజయ్య, గుంటుక అరవింద్, కుతుబుద్దీన్, అందే మారుతి కంప్యూటర్ ఆపరేటర్ సతీష్ కుమార్ సిబ్బంది మరియు పలువురు వ్యాపారస్తులు పాల్గొన్నారు..

# పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**నేరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

**తంగళ్లపల్లి,జనవరి 31,ప్రభాతవార్త:**



పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. తంగళ్లపల్లి మండలం నేరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాల ఆవరణ, తరగతి గదులు, మధ్యాహ్న భోజనాలు సిద్ధం చేసే గది, వండే విధానాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం ఈ రోజు ఏ ఏ ఆహార పదార్థాలను తయారు చేస్తున్నారో ఆరా తీశారు. కూరగాయలు పప్పు, కోడిగుడ్లు సిద్ధం చేస్తుండగా, నాణ్యతను తనిఖీ చేశారు. ఈ రోజు ఎందరు విద్యార్థులు, టీచర్లు హాజరయ్యారో ఆరా తీయగా, మొత్తం 84 మంది విద్యార్థులు, అందరూ టీచర్లు వచ్చారని కలెక్టర్ దృష్టికి ప్రధానోపాధ్యాయులు విద్యాసాగర్ తీసుకెళ్లారు. విద్యార్థులకు బోధన..స్కూల్ లోని 6వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు గదులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా 10 వ తరగతి లో మ్యాథ్స్, ఫిజిక్స్, బయాలజీ పాఠాలు బోధించారు. విద్యార్థులకు మ్యాథ్స్ ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. విద్యార్థులను ఉత్తేజ పరిచారు.పదో తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులను సిద్ధం చేయాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. ప్రతి పాఠ్యాంశాన్ని క్షుణ్ణంగా వివరించాలని పేర్కొన్నారు.

# సిరిసిల్ల వార్త



## మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్

**ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:**



మండల విద్యా వనరుల కేంద్రంలో ఫిజికల్ సైన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలు,కేజీబీవీ,మోడల్ స్కూల్, గురుకుల పాఠశాలలకు చెందిన 10 వ తరగతి విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ ఆవశ్యకతను జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు . టాలెంట్ టెస్ట్ లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు దివ్య , నిత్య , కేజీబీవీ పాఠశాల విద్యార్థిని అర్పిత అత్యుత్తమ మార్కులు సాధించి మండల స్థాయిలో మెదటి మూడు స్థానాలు పొందారు. గెలుపొందిన పాఠశాలల విద్యార్థులను జిల్లాస్థాయిలో జరిగే ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ కు పంపనున్నట్లు మండల విద్యాధికారి సి,హెచ్.శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో గాలిపెల్లి పాఠశాల హెచ్ ఎం పావని , పెద్దలింగాపూర్ హెచ్ ఎం తిరుపతి, మండల ఫిజికల్ సైన్స్ కోఆర్డినేటర్ ఎస్.మధుసూదన్ , ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## క్షతగాత్రులను పరామర్శించిన కలెక్టర్

**సిరిసిల్ల టౌన్ ప్రభాత వా ర్త:**



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.గంభీరావుపేట మండలం గోరంటల గ్రామ శివారులో కామారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ ఎక్స్ప్రెస్ బస్సు సిరిసిల్లకి వస్తుండగా, గోరంటాల బ్రిడ్జి మూలం వద్దకు రాగానే బ్రేకులు ఫెయిలై ఎదురుగా ఉన్న పొలంలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమా దంలో ప్రయాణికులకు గాయాలయ్యాయి. సిరిసిల్ల లోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి( జీజీహెచ్) కు తరలించారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ ఆసుపత్రికి చేరుకుని, క్షతగాత్రులను పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు ఆదేశించారు.

## మున్సిపల్ కమిషనర్గా బాధ్యతలు స్వీకరించిన సమ్మయ్య

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**



సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న లావణ్య జిహెచ్ఎంసి కి బదిలీపై వెళ్లారు. హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్గా విధులు నిర్వహిస్తున్న సమ్మయ్య సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలను స్వీకరించారు

## యువత సన్మార్గములో నడవాలి

**ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:**



గ్రామీణ యువతరం సన్మార్గములో నడవాలని రూరల్ సిఐ మొగిలి పేర్కొన్నారు . జిల్లా ఎస్పీ సూచనల మేరకు పోలీసుల ఆధ్వర్యంలో మండలంలోని వల్లికుంటపల్లి గ్రామం లో శుక్రవారం జరిగిన మీ కోసం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు, గంజాయి లాంటి చెడు అలవాట్లపై యువత అవగాహన కలిగి ఉండాలని సూచించారు .ముఖ్యంగా రోడ్డు భద్రత , ట్రాఫిక్ నియమాలు అందరూ తెలుసుకొని ప్రయాణము పై జాగ్రత్తగా ఉండాలన్నారు . 100 డయల్, మూఢ నమ్మకాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు . పిల్లలు పెడదారిన పోకుండా చూసే భాధ్యత తల్లి దండ్రుల భాధ్యత అన్నారు . యువతి యువకులు ఉన్నత విద్యనభ్యసించి తమ భవిష్యత్ ఉన్నత శిఖరాలకు చేరినప్పుడే కన్న తల్లిదండ్రులకు సమాజములో గౌరవం పెరుగుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్ గౌడ్ , ఏ ఎస్ ఐ ఫసియొద్దీన్ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## యువతి వివాహానికి టేకు మంచాల వితరణ

**ప్రభాతవార్త,ఇల్లంతకుంట:**



మండలంలోని గొల్లపల్లె గ్రామానికి చెందిన ఒరుపుల ఎల్లయ్య యాదవ్ పుత్రికా రవళిసాయికృష్ణ వివాహానికి బిటిఆర్ ఫౌండేషన్ వ్యవస్థా పకుడు తిరుపతి రెడ్డి శుక్రవారం టేక్ మంచాలు అందించారు . దాదాపు 10 వేల రూపాయల గల వస్తువులను అందించారు . తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదింటి ఆడపడుచు వివాహానికి వితరణ చేస్తానని తెలిపారు . ఈ కార్యక్రమంలో అనగోని యాదగిరి గౌడ్ , పున్ని లింగయ్య ,అనగోని అవినాష్ , గజ్జల శ్రీనివాస్ , బొప్పెన పర్శరాము , ఒరుపుల ప్రశాంత్ , బొంగోని శ్రీనివాస్ , ఎల్లయ్య , కనుకయ్య , మల్లేశం , రాజయ్య, మహేష్ లు పాల్గొన్నారు

## నూతన కమిటీ నియామకం

**తంగళ్ళపల్లి,జనవరి 31,ప్రభాతవార్త:**



భారతీయ జనతా పార్టీ తంగళ్ళపల్లి మండల నూతన కమిటీని బిజెపి మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో నియామకం జరిగింది. మండల బిజెపి ప్రధాన కార్యదర్శిగా ఇటి కల రాజు,బీజేవైఎం మండల అధ్యక్షునిగా కోనిని వినయ్ యాదవ్,ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా కన్నా అరుణ్ కుమార్,ఓబిసి మోర్చా అధ్యక్షునిగా నాగుల శ్రీనివాస్ లు నియామకమయ్యారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని నూతనంగా నియమకైన వారు పేర్కొన్నారు.

## సేవలు మరువలేనివి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**



ఉద్యోగ సేవలు మరువలేనివని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కొనియాడారు. జిల్లా సమీకృత కార్యాలయంలో శుక్రవారం ఏడీ సర్వే గౌరిశెట్టి బాలచంద్రం ఉద్యోగ విరమణ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏడీ సర్వే గౌరిశెట్టి బాలచంద్రం సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ శాఖలో దాదాపు 32 ఏండ్ల సేవలు అందించారని వివరించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రాధాభాయ్, రాజేశ్వర్, జిల్లా పశువైద్యాధికారి రవీందర్ రెడ్డి, ఆయా శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గద్దర్ జయంతి వేడుకలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



ప్రజా యుద్ధనౌక గద్దర్ 77వ జయంతి వేడుకలు శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యఅతిథులు షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల కమలాకర్ , జాతీయ మాలల ఐక్యవేదిక జాతీయ కార్యదర్శి బిట్ల శివ శ్రీనివాస్ కుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాదు రవీంద్రభారతిలో అధికారికంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గద్దర్ జయంతి వేడుకలు జరపడం అభినందనీయమన్నారు. కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగదండి స్వామి, నల్ల రాజకుమార్, జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏడ బోయిన ప్రభాకర్ లతోపాటు పలువు నాయకులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం అందించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామ శివారులో కామారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ ఎక్స్ప్రెస్ బస్సు శుక్రవారం కామారెడ్డి నుండి సిరిసిల్లకి వస్తుండగా , గోరంటాల బ్రిడ్జి మూలమలుపు వద్దకు రాగానే బ్రేకులు ఫెయిలై ఎదురుగా ఉన్న పొలంలోకి దూసుకెళ్లింది. ప్రమాదంలో ప్రయాణికులకు గాయాలు కాగా, సిరిసిల్ల లోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ ఆసుపత్రికి చేరుకుని, క్షతగాత్రులను పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.

# చెత్తమయమైన వేములవాడ మండల పరిషత్ మున్సిపల్ పార్క్

## పట్టించుకోని మున్సిపల్ అధికారులు

### -ఉదయం వేళలో పార్కు ను శుభ్రం చేసి గేటు తీసి ఉంచాల్సిన సిబ్బంది విధులకు ఎగనామం






వేములవాడ రూరల్, ప్రభాతవార్త:

వేములవాడ మండల పరిషత్ ఆవరణలో మున్సిపల్ పార్కు చెత్త చెదారంతో నిండి అపరిశుభ్రంగా మారింది. ఉదయం వేళలో పార్కును శుభ్రం చేయాల్సిన సిబ్బంది రాకపోవడంతో వాకర్ తీవ్ర ఇబ్బంది పడ్డారు. వేములవాడ పట్టణ ప్రజలకు ఆహ్లాదంగా ఉండేలా మున్సిపల్ ఆధ్వర్యంలో దాదాపు రెండు కోట్ల రూపాయలకు పైగా నిధులు వెచ్చించి పూర్తి చేసి గత కొన్ని నెలల క్రితం ప్రారంభించారు. అప్పటినుండి పట్టణ ప్రజలు ఆహ్లాదం కోసం పార్కుకు ప్రతిరోజు తమ పిల్లపాపలతో వస్తూ కాస్త సేద తీరుతున్నారు. అలాగే మండల పరిషత్ ఆవరణలో ఉదయం ,సాయంత్రం వేళలో చాలామంది వాకింగ్ చేస్తున్నారు. వాకింగ్ అనంతరం కాస్త సేద తీరేందుకు పార్కులో కూర్చుంటున్నారు. అయితే గత కొద్ది రోజులుగా పార్క్ లో శుభ్రం చేయాల్సిన సిబ్బంది పట్టించుకోవడం లేదు. పార్కు మొత్తం చెట్ల నుండి రాలిన ఆకులతో నిండిపోయింది. వెంటది వెంట చెత్తను తొలగించాల్సిన మున్సిపల్ సిబ్బంది ఇటీవల పట్టించుకోవడం లేదు. అలాగే పార్కు లో చెట్లకు సరిగా నీరు లేక పలు మొక్కలు ఎండిపోతున్నాయి. జనవరి 26 తో ప్రస్తుత పాలకవర్గం గడువు తీరడంతో పట్టించుకునే వారే లేరు. శుక్రవారం ఉదయం 8 గంటలు అయినా పార్కు గేటుకు వేసి ఉన్న పాలని మాత్రం తీయలేదు . ఇప్పటికైనా పార్కులో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని వాకర్స్ కోరుతున్నారు.

# నేరాల నివారణ, నేర చేదనే లక్ష్యంగా పనిచేయండి

**-ప్రజా సమస్యలపై సత్వరంగా స్పందించండి**
**-మల్టీజోన్1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



నేరాల నివారణ నేరచేదనే లక్ష్యంగా పనిచేయాలని మల్టీజోన్1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు మల్టీజోన్1 ఐజి శ్రీ చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్ జిల్లాలో ఉన్న డిఎస్పి, సి.ఐ,ఎస్.ఐ స్థాయి అధికారులతో శుక్రవారం జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఐజి కి పులమొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ బలగాల చే గౌరవవందనం స్వీకరించారు. ఈ సదర్భంగా జిల్లా ఎస్పి జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం జిల్లా పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలు, పోలీస్ అధికారుల యొక్క పనితీరు, జిల్లాలో నమోదైన కేసుల యొక్క వివరాలను ఐజిపి కి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో ఉమెన్ సేఫ్టీ, సైబర్ క్రైమ్, నేర నియంత్రణ, కేసుల విచారణ తీరు, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకోవలసిన ప్రత్యేక చర్యల గురించి చర్చించడం జరిగింది. క్షేత్రస్థాయిలో పోలీస్ అదికారులకు, సిబ్బంది ఎదురవతున్న సమస్యలను కూలంకషంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి పలు విలువైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా మల్టీజోన్1 ఐజి శ్రీ చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్ గారు మాట్లాడుతూ.... సమర్థవంతమైన పోలీసు వ్యవస్థతోనే శాంతి భద్రతల వ్యవస్థ పటిష్టంగా ఉంటాయని అన్నారు. సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని నిజాయితీ తో విధులు నిర్వహిస్తూ, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ఠలు తీసుకవచ్చే పోలీస్ అదికారులకు,సిబ్బందికి అండగా నిలుస్తానని అన్నారు. జిల్లాలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపులోనే ఉన్నాయని, జిల్లా ఎస్పీ నేతృత్వంలో పోలీస్ అధికారులు, సిబ్బంది శాంతిభద్రతల గురించి చేస్తున్న కృషి అభినందనీయమని వారి యొక్క పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు. ఎస్పి, డిఎస్పి లు క్రమం తప్పకుండా తమ పరిధిలో ఉన్న స్టేషన్లను ప్రత్యక్షంగా సందర్శించి, వారి పనితీరు సమీక్షించాలని,తమ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకుని వాటి ప్రకారం నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. రోజువారీ పెట్రోలింగ్ ను మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని, వీలైనంత తక్కువ సమయంలో బాధితుల వద్దకు చేరుకోవాలని సూచించారు. నేరస్తులను పట్టుకోవటంలో, నేరపరిశోధనలో, సాంకేతిక ఆధారాలను మరియు సీసీటీవీ కెమెరాలను ఉపయోగించుకోవాలని అధికారులకు సూచించారు. పాత నేరస్తుల కదలికల మీద నిఘా వేసి ఉంచాలని, వారు మళ్ళీ నేరాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వలని, మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, షీ టీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. డ్రగ్స్ సరఫరా మరియు వినియోగం మీద ఉక్కుపాదం మోపాలని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలలో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపీఎస్, డిఎస్పి లు రఘు చంధర్, రాములు, రంగా రెడ్డి, డిసిఆర్బి, ఎస్ బి, ఐటీ కోర్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్అలీఖాన్, రఫీక్ ఖాన్, శ్రీనివాస్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్, వేణు మరియు సి.ఐ లు వేణుగోపాల్,రామ్ నరసింహారెడ్డి,రవి,నిరంజన్ రెడ్డి, కృష్ణ రెడ్డి, సురేష్ ,మరియు ఎస్.ఐ లు, డిసిఆర్బి ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన రామగుండం ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామగుండం నియోజక వర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. రామగుండంలో 800 మెగవాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్ పనులను అతి త్వరలో ప్రారంభించాలని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు రామగుండంలో అమలు చేస్తున్న విధానం గురించి, పెండిరగ్‌లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే చర్చించారు. రామగుండం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, రామగుండం అభివృద్ధి కోసం అండగా ఉంటామని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. రామగుండం అభివృద్ధి కోసం భరోసా ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రామగుండం ప్రజల పక్షాన ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ని ఏఐసీసీ శుక్రవారం ప్రకటించింది.తనను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన కాంగ్రెస్ అధిష్ఠానంకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

**-ఐటి మంత్రి శ్రీధర్ బాబు**

మంథనిరూరల్ ప్రభాతవార్త:



జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మంథని ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని పట్టణంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేపిస్తానని, ప్రెస్ క్లబ్ సభ్యులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో భాగస్వామ్యం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని ఆయన పేర్కొన్నారు. నిత్యం ప్రజల కష్టాలతో మమేకమవుతున్న జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో మంథని నియోజక వర్గాన్ని సుందరంగా తీర్చిదిద్దే క్రమంలో జర్నలిస్టులు సహకరించాలని ఆయన కోరారు. ప్రభుత్వం నుండి వచ్చేటువంటి సంక్షేమ పథకాలాలో అర్హులైన జర్నలిస్టులకు అవకాశం కల్పిస్తామని ఆయన మరోసారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్, ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, కోశాధికారి తగరం రాజు, సభ్యులు దొరగోర్ల రవీందర్, తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంతో పాటు బడి తండా గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మండల వైద్యాధికారి సంపత్తో కలిసి జిల్లా వైద్యాధికారి రజిత శుక్ర్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి రజిత మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జాతీయ కార్యక్రమాలపై ఆరోగ్య సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశామన్నారు. ఎప్పటికప్పుడు జాతీయ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు రేఖ, కార్తీక్, ఎఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి విగ్రహాన్ని దర్శించుకున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల రూరల్ తకల్లపల్లి గ్రామంలో శుక్ర వారం రోజున జగి త్యాల్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కొండ లక్ష్మణ్ రీలి గ్రూప్ ఇండస్ట్రీలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం హోమ కార్యక్రమంలో పా ల్గొని ఆంజనేయ స్వామి విగ్రహాన్ని పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి దర్శిం చుకున్నారు.

# జట్టి రాదాను సన్మానించిన జిల్లా కలెక్టర్

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలం లోని ఇందుర్తి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలుగా పని చేస్తూ శుక్రవారం పదవి విరమణ పొందిన సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో శ్రీమతి జెట్టి రాధా ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సన్మానించారు ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు

# గ్రామీణ రహదారులకు మహర్దశ...

**మానకొండూర్ నియోజకవర్గానికి రూ13.18 కోట్లు మంజూరు..**

**ఉత్తర్వులు జారీ చేసిన సర్కార్..**

**ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండూర్ నియోజకవర్గంలోని పలు గ్రామీణ రహదారులకు మహర్దశ పట్టుకున్నది. నియోజకవర్గం పరిధిలోని పలు రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ ద్వారా 13కోట్ల 18 లక్షల 45వేల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తూ,ఉత్తర్వులు జారీ జారీ చేసినట్లు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ శుక్రవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. నియోజకవర్గంలో 33.09 కిలో మీటర్ల వరకు 9 ప్రాంతాల్లో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మానకొండూర్ మండలం గంగిపల్లి నుండి కొండపలకల, పచ్చునూరు వరకు 8.55 కి.మీటర్ల బీటీ రోడ్ నిర్మాణం. తిమ్మాపూర్ మండలంలో రామకృష్ణ కాలనీసుభాష్ నగర్ నుంచి తిమ్మాపూర్ వరకు కిలోమీటర్ వరకు బీటీ రోడ్డు. శంకరపట్నం మండలంలో పీడబ్ల్యూడీ రోడ్ నుంచి మెట్ పల్లి మీదుగా బేతిగల్ వరకు 1.60 కిలో మీటర్ల రోడ్ నిర్మాణం. ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ నుండి అంతగిరి మీదుగా మెదక్ జిల్లా సరిహద్దు వరకు 1.10 కిలోమీటర్ల వరకు రోడ్డు నిర్మాణం చేపడతారు. అలాగే ముస్కానీపేట్ నుండి ఇల్లంతకుంట, వెంకట్రావుపల్లి మీదుగా మెదక్ జిల్లా సరిహద్దు వరకు 7.24 కిలో మీటర్ల రోడ్డు నిర్మాణం, సిరికొండ నుంచి దాచారం మీదుగా బోటిమీదిపల్లె వరకు 3.90 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం. బెజ్జంకి మండలంలో పీడబ్ల్యూడీ రోడ్ (రాజీవ్ రహదారి) నుంచి చీలాపూర్, రేగులపల్లి మీదుగా కొత్తపల్లి వరకు 0.80 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం. జిల్లా పరిషత్ రోడ్ నుంచి గుండారం




మీదుగా చీలాపూర్ వరకు 3.50 కిలోమీటర్ల వరకు, అలాగే బెజ్జంకి నుండి రేపాక మీదుగా కల్లెపల్లి వరకు 5.40 కిలో మీటర్ల రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.. అన్ని గ్రామాలకు రవాణా సౌకర్యాల కల్పన:ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి.. మానకొండూర్, నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి పాటుపడుతున్నట్టు ఆయన వివరించారు. ముఖ్యంగా అన్ని గ్రామాలకు రవాణా సౌకర్యాలు మెరుగుపర్చుడంపై దృష్టి సారించడమే కాకుండా ఆ దిశగా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా, సిమెంట్ రోడ్లుగా మార్చేందుకు కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. వర్షాకాలంలో కురిసిన వానలకు రోడ్లు దెబ్బతిన్న ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించేందుకు ప్రజలు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని, అందుకే ఆ రోడ్లకు ప్రాధాన్యతనిస్తూ పనులు చేపట్టేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయించినట్టు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరుకు కృషిచేసిన ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## చదువుతో పాటు క్రీడల్లో రానించాలి.....

**మానకొండూర్ శాసనసభ్యులు కవ్వం పల్లి.**

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల వైపు దృష్టి మళ్లించాలని మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం తిమ్మాపూర్ మండలం రామకృష్ణకాలనీలోని వాగేశ్వరి కాలేజీ అఫ్ ఫార్మసీ, నెహ్రూ యువ కేంద్రం సహకారంతో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజతయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నవీన పోకడలకు పోకుండా చిన్నతనం నుంచే పిల్లలను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. యువత పెడ దారి పట్టి జీవితాలలో నాశనం చేసుకుంటున్నారని, అందులో కూడా విద్యార్థులు ఉండడం ఆందోళన ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మాదకద్రవ్యాలకు బానిసలు కావడం అత్యంత ప్రమాదకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యువకులు, విద్యార్థులు చదువులకే పరిమితం కాకుండా క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలన్నారు. ఆరోగ్యంగా దేహదారోగ్యంగా ఉండాలంటే చదువు,క్రీడలు రెండింటిని సమతుల్యం చేసుకొని ముందుకు సాగాలన్నారు. క్రీడల వల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన కార్యదర్శి గంద్ర శ్రీనివాస్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి డి.శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు డి.వినోద్, సీహెచ్ ప్రకాశ్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ రెడ్డి, మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమణారెడ్డి, ఎస్.ఎల్ గౌడ్ నాయకులు శ్రీనివాస్ రావు ,గోపు మల్లారెడ్డి, బండారి రమేశ్,పోలు రాము , రమేశ్,కొండల్ రావు తోపాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## నులిపురుగుల నివారణ మాత్రలు అందించాలి కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్,ప్రభాత వార్త:

ఫిబ్రవరి 10న నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని ఒకటి నుంచి 19 ఏళ్ల లోపు వారందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు మింగించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి తో కలిసి జిల్లా వైద్యశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో చదివే విద్యార్థులతో పాటు వలస కూలీల పిల్లల వివరాలతో జాబితా తయారు చేసి మాత్రలు అందించాలని పేర్కొన్నారు. నిర్దేశించిన మోతాదు ప్రకారం ఆల్బెండజోల్ మాత్రలు మింగిన వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో తిరుగుతూ నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోకుంటే కలిగే నష్టాలను అన్ని విద్యాసంస్థల్లో వివరించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు హ్యాండ్ వాష్, గోర్లు కత్తిరించుకోవడంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్వో వెంకటరమణ, జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి సాజిదా, డీడబ్ల్యువో సబిత, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



## శిశుగృహ నుండి శిశువు దత్తత

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీంనగర్ శిశు గృహలో పెరుగుతున్న నాలుగు నెలల శిశువును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా పూనేకు చెందిన దంపతులకు దత్తత ఇచ్చారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. ఇందుకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం భగత్ నగర్ కరీంనగర్ లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, డిసిపిఓ పర్వీన్, పిఓ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి, సోషల్ వర్కర్ రాజేష్ పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## సమాచార శాఖలో వీరాంజనేయులు అత్యుత్తమ సేవలు

**అంకితభావం, నిబద్ధతకు మారుపేరు..**

**34 ఏళ్ల పాటు మచ్చలేకుండా విధుల నిర్వహసమాచార,**

**పౌర సంబంధాల శాఖ ఎడి లక్ష్మణ్ కుమార్ ఏపీఆర్**

**ఓ వీరాంజనేయులు ఉద్యోగ విరమణ సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు**

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

ఏపీఆర్ఓ వీరాంజనేయులు దాదాపు 34 సంవత్సరాలు ఎలాంటి మచ్చ లేకుండా పనిచేసే మంచి పేరు సంపాదించుకున్నారని సమాచార పౌర సంబంధాల శాఖ కరీంనగర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఏ లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. వీరాంజనేయులు నిత్యం అంకిత భావం నిబద్ధతతో పనిచేస్తూ సమాచార శాఖకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని తెలిపారు. ఏపీఆర్ఓగా పనిచేస్తున్న మార్క వీరాంజనేయులు ఉద్యోగ విరమణ పురస్కరించుకొని సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఏ లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం శుక్రవారం కరీంనగర్ ప్రెస్ భవన్ లో జరిగింది. అసిస్టెంట్ డైరెక్టర్ కె లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు సిబ్బంది, టీఎన్జీవో సంఘం నేతలు, జర్నలిస్టులు బంధుమిత్రులు, ఉద్యోగులు ఏపీఆర్ఓ వీరాంజనేయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ క్రమశిక్షణ అంకితభావంతో వీరాంజనేయులు అత్యుత్తమంగా బాధ్యతలు నిర్వర్తించారని పేర్కొన్నారు. ఎప్పుడు ఎలాంటి నచ్చులేకుండా మధ్యతరగతంగా పనిచేశారని తెలిపారు. కుటుంబ సభ్యులుగా కలిసిమెలిసి ఉద్యోగ బాధ్యత నిర్వహణలో నిత్యం పాలుపంచుకున్నామని చెప్పారు. మా శాఖ నుంచి ఒక కుటుంబ



సభ్యులు పదవి విరమణ చేయడం బాధాకరమైనప్పటికీని, పదవి విరమణ ప్రతి ఉద్యోగికి తప్పనిసరి అని తెలిపారు. ఉద్యోగానికి వన్నెతెచ్చిన వీరాంజనేయులు : ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదలిగా పనిచేసిన ఏపీఆర్ఓ వీరాంజనేయులు ఆ పదవికే వన్నెతెచ్చారని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంగెం లక్ష్మణరావు పేర్కొన్నారు. ఏపీఆర్ఓ వీరాంజనేయులు టీఎన్జీఓ సంఘం ప్రతినిధులుగా కలిసి వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీఆర్వో వీరాంజనేయులు జిల్లాకు వచ్చి ఏడాది గడుస్తున్న సమాచార శాఖలో మంచి గుర్తింపు తీసుకొచ్చారన్నారు. ఆయన శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు ఏపీఆర్ఓ వీరాంజనేయులు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో టీఎన్జీవో సంఘం ప్రతినిధులు రాగి శ్రీనివాసు రాజేష్ భరద్వాజ్, సర్దార్ హర్వీందర్ సింగ్, హస్గర్, సిద్దిపేట జిల్లా డిపిఆర్ఓ రవికుమార్ పెద్దపెల్లి ఇన్చార్జి డిపిఆర్ఓ జగన్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఉషారాణి, సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయ సిబ్బంది రాజకుమార్, బి భూమేశ్, శ్రీనివాస్, చిట్టెమ్మ, శివాని, ఆయేషా ముంతాజ్, తిరుపతి, జర్నలిస్టులు,తదితరులు పాల్గొన్నారు.

## శీతల పానీయాలు తీసుకోవడం చాలా ప్రమాదకరం డాక్టర్ శ్రావణ్ కుమార్

శంకరపట్నం, ప్రభాతవా

శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు 2 అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కర్ డాక్టర్ శ్రవణ్ కుమార్, హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ, సుగర్ బోర్డ్ గురించి శీతల పానీ యాలు తీసుకోవడం వల్ల జరిగే అనర్థాల గురించి తల్లులు తీసుకోవలసిన పోషకాహారం గురించి ఆయన వివరించారు. ఈ సందర్భంగా అక్షర అభ్యాసం, కుష్టు వ్యాధి, నిర్మూలన, ప్రతిజ్ఞ, చేయించారు. ఈ కార్యక్రమానికి ఏఎన్ఎం అంగన్వాడి టీచర్ ఆశాలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వార్తల బహిష్కరణ

## -- మద్యం సిండికేట్ పై ఎక్సైజ్ స్టేషన్ లో ఫిర్యాదు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

మా ఇల్లు మాకు కావాలంటూ హుజురాబాద్ జర్నలిస్టులు ఐదు రోజులుగా నిరసన కార్యక్రమాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకోకపోవడని నిరసిస్తూ శుక్రవారం నుండి కాంగ్రెస్ పార్టీ వార్తలను బహిష్కరిస్తున్నట్లు హుజురాబాద్ ప్రెస్ క్లబ్ చేసినట్లు క్లబ్ కో కన్వీనర్ కాయిత రాములు తెలిపారు. శుక్రవారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో హుజురాబాద్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు రోజులుగా నివేశన స్థలాల సమస్యపై నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. 20 సంవత్సరాలుగా ఎన్నో కష్టాలు ఎదుర్కొని సాధించుకున్న ఇళ్ల స్థలాలపై కాంగ్రెస్ నాయకుడు కేసు వేసినప్పటికి దానిని ఉపసంహరించడంలో నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్ విఫలమయ్యారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు జర్నలిస్టుల సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు.

**- మద్యం సిండికేట్ పై ఫిర్యాదు....**

హుజురాబాద్ ప్రాంతంలో మద్యం మాఫియా సిండికేట్ గా ఏర్పడి ప్రభుత్వ నిబంధనలను విరుద్ధంగా సిట్టింగ్ లను ఏర్పాటు చేస్తుందన్నారు. అదే విధంగా పెద్ద మొత్తంలో డబ్బులు దండుకొని బెల్ట్ షాపులకు మద్యం విక్రయిస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నారని మండిపడ్డారు. ఈ అక్రమ దందా ను అరికట్టాలని ఎక్సైజ్ సిఐ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మద్యం సిండికేట్ దందా పై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు భరణి కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షుడు మక్సుద్, సత్యరాజ్, శ్రీనివాస్, జర్నలిస్టులు ఆంజనేయస్వామి, కిరణ్ కుమార్, నరసింహా రెడ్డి, శ్రీధర్, రవీందర్, సతీష్, రాజు, సతీష్, స్వామి, చందు, టేకుల సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ, పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తా

## -- పట్టభద్రుల ఎమ్మెల్సీఅభ్యర్థి డాక్టర్ బండారి రాజ్ కుమార్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

నిరుద్యోగుల, పట్టభద్రుల సమస్యల పరిష్కారానికై ప్రైవేటు ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యల పరిష్కారానికై శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు, ఆర్కే హాస్పిటల్ చైర్మన్ టీజీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ బండారి రాజ్ కుమర్ స్పష్టం చేశారు. శుక్రవారం హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వాకర్స్ నాయకులను, సభ్యులను, క్రీడాకారులను డాక్టర్ బండారి రాజ్ కుమార్ వారిని కలసి పట్టభద్రుల మద్దతు కోరారు. ఈ సందర్భంగా వాకర్స్ తో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే నిరుద్యోగుల పట్టభద్రుల, ప్రైవేటు ఉపాధ్యాయుల, వివిధ దళిత ప్రజా సంఘాల నాయకులను అందరిని కలుసుకొని ఆయా సమస్యలను అడిగి తెలుసుకుని తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే అన్నింటినీ పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చిత్తశుద్ధితో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రెగ్యులర్ ఉద్యోగాలకై జాబు క్యాలెండర్ అమలు చేసే విధంగా పోరాడతానన్నారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగాల రిక్రూట్‌మెంట్ ప్రక్రియ జరుగుతున్నప్పుడు కొన్ని కారణాల వల్ల బ్యాక్ లాగ్ చేరకుండా రీ లింకువేస్మెంట్ అమలు చేసి తద్వారా ఒకటి మూడు విధానంలో అభ్యర్థులకు పోస్టింగ్ ఇచ్చేలా కృషి చేస్తానన్నారు. నిరుద్యోన్ని తొలగించేందుకు 5000 కోట్లు బడ్జెట్ కేటాయించి ఉపాధి కల్పించే విధంగా కృషి చేస్తానన్నారు. ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీల ప్రయోజనాల కోసం జీవో 29 జీవో 55 లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తానని ఈ సందర్భంగా బండారి రాజ్ కుమార్ హామీ ఇచ్చారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాములు, నిరుద్యోగ గ్రాడ్యుయేటర్ కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తానని, స్టడీ సర్కిల్స్ లైబ్రరీలు ఎక్కువ బ్రాంచీలు పెంచే విధంగా పాటుపడతానన్నారు. ప్రైవేటు పాఠశాల కళాశాల ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు కనీస వేతన చట్టం తీసుకురావడానికి పోరాడతానని హామీ ఇచ్చారు. కార్పొరేట్ గుత్తాధిపత్యాన్ని విచ్ఛిన్నం చేయడానికి కఠినమైన చట్టాలను అమలుకై, చిన్న పాఠశాలలను ప్రోత్సహించడానికి కృషి చేస్తానన్నారు. బోధన నైపుణ్యాలను పెంపొందించడానికి ఉచిత శిక్షణ సర్టిఫికేషన్ ఇవ్వడంతో పాటు ప్రైవేటు టీచర్లకు లెక్చరర్స్, జూనియర్ న్యాయవాదులకు కు ఆరోగ్య భీమా ఇచ్చేలా కృషి చేస్తానన్నారు. గవర్నమెంట్ జాబ్ హోల్డర్స్ కు గ్రాడ్యుయేట్లు పెండింగ్ లో ఉన్న డిపిఆర్‌సి సమస్యలను పరిష్కరించడం కోసం కృషి చేస్తానని, పాత పెన్షన్ పథకం కోసం పోరాడతారని రాజ్ కుమార్ హామీ ఇచ్చారు. మెడికల్, ఆరోగ్య శాఖ ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన అదునాతన పరికరాలను తెప్పించేందుకు ప్రభుత్వ వైద్యులు, పారామెడికల్, నర్సింగ్ సిబ్బంది సంక్షేమము కోసం పోరాటం చేస్తానన్నారు. ఫార్మ్ డి, బి ఫార్మసీ, డి ఫార్మ్ గ్రాడ్యుయేషన్ వారికి ప్రభుత్వ హాస్పిటల్స్ పీహెచ్సీలలో క్లినికల్ ఫార్మసిస్ట్ గా ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తానన్నారు. అలాగే ఫిజియోథెరపీ మండలి స్థాపనకు చిత్తశుద్ధితో పాటు పడుతానన్నారు. అంతేగాక ఒప్పంద ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తాను ఎమ్మెల్సీగా చిత్తశుద్ధితో పరిష్కరించేందుకు కృషి చేస్తానని డాక్టర్ రాజకుమార్ హామీ ఇచ్చారు. అందుకని అంకితభావంతో ప్రజాసేవ చేసేందుకు ముందుకు వచ్చిన తనను గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా గెలిపించి అందరూ సహాయ సహకారాలు అందించాలని బండారి రాజ్ కుమార్ పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, తాజా, మాజీ కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య నరసింహారెడ్డి, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి ఎండి. మతిన్, పిడి రాజిరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు పరాంకుశం కిరణ్ కుమార్, మండల యాదగిరి, వాకర్స్ సదానందం, రవీందర్, దామోదర్ రెడ్డి, వేణు, సారయ్య, భాస్కర్, రమేష్, ఐలయ్య, శ్రీనివాస్, రఘునాథం, శాంతయ్య, ప్రభాకర్, సదానందం, తిరుపతి, ఫుట్ బాల్, హాకీ ప్లేయర్స్ పాల్గొన్నారు.



# ఘనంగా పిడి సారయ్యకు పదవి విరమణ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల సెకండరీ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేసే పదవి విరమణ పొందిన సొల్లు సారయ్య సన్మాన కార్యక్రమం సభ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్ వివిఎస్ జనార్ధన్ రావు మాట్లాడుతూ ఉద్యోగి తన విధులను సక్రమంగా నిర్వహించినప్పుడు మంచి పేరు వస్తుందని అన్నారు. సారయ్య పిఈటిగా, పీడిగా తన ఉద్యోగ పదవీ కాలంలో అనేక మంది పిల్లలను కబడ్డీ, ఖోఖో, ఇతర క్రీడల్లో నిష్ణాతులను చేశారని అన్నారు. ఎంతో మంది జాతీయ, రాష్ట్ర స్థాయిలో క్రీడల్లో తమ ప్రతిభ చూపారని అన్నారు. ఆయన శిష్యులు ప్రస్తుతం అనేక మంది పిఈటీలుగా, ఇతర ఉద్యోగాల్లో వివిధ హోదాల్లో చేస్తున్నారని అన్నారు. పదవి విరమణ ప్రతి ఒక్కరికి వస్తుంది కానీ రోజు ఎంత మంది పిల్లలు అయ్యో ఈయన లేకపోతే సేవలందించేవారు ఎవరు ఉంటారని భావించినప్పుడే ఆ ఉద్యోగికి సార్థకత అన్నారు. అనంతరం సారయ్య మాట్లాడుతూ తాను 40 సంవత్సరాలుగా వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేశానని, ఎల్లప్పుడూ మైదానంలో ఉంటూ పిల్లలను క్రీడల్లో నిష్ణాతులను చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నానని అన్నారు. నా బాధ్యతగా భావించి ఎందరో క్రీడాకారులను తయారు చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, పేట జాతీయ అధ్యక్షులు ఊసు రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం బొరగాల తిరుమల, ఈశ్వర్ రెడ్డి, ఆసియా, రాములు, సంపత్, మారుతి, ప్రసాద్, రవికుమార్, రవీందర్ రిటైర్డ్ పిడి కొన్ని రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త

# మెరుగైన సౌకర్యాలను కల్పిస్తాం

## -- కమిషనర్ సమ్మయ్య

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో మెరుగైన సౌకర్యాల కల్పన కోసం తనకు ప్రజలు సహకరించాలని, మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని హుజురాబాద్ నూతన కమిషనర్ ఎన్. సమ్మయ్య అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో నూతన కమిషనర్ గా ఆయన పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం హుజురాబాద్ మున్సిపల్ కమీషనర్ గా పనిచేసిన సల్వాది సమ్మయ్య సిరిసిల్లకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో పదవి బాధ్యతలు స్వీకరించారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో తాను గతంలో నివసించానని, తనకు పట్టణ సమస్యలన్ని అవగాహన ఉన్నాయని అన్నారు. గతంలో కన్నా మెరుగైన మౌలిక సదుపాయాలను ప్రజలకు కల్పించడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా పనిచేస్తూ మున్సిపల్ ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉంటానని అన్నారు. కాగా నూతన కమిషనర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సమ్మయ్యకు మున్సిపల్ మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, సానిటరీ అధికారి కిషన్ రావు, ఏఈ సాంబరాజు, ఉద్యోగులు వినయ్, శ్రీనివాస్, సానిటరీ జవాన్ ప్రతాప్ రాజు, రమేష్, అనిల్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.

# ఘనంగా గద్దర్ జయంతి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

ప్రజా యుద్ధనౌక ప్రజా గాయకులు గద్దర్ 77 వ జయంతి కార్యక్రమం శుక్రవారం సాయంత్రం అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ప్రజా కళాకారులు శనిగరపు బాబ్జి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ



కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ.... సమ సమాజ స్థాపన కోసం పీడిత ప్రజల అభివృద్ధి కోసం అసమానతలు లేని సమాజం కోసం ప్రత్యేక తెలంగాణ సాధన కోసం కృషి చేసిన గద్దర్ ఆశయాలను కొనసాగించాలని కోరారు. ప్రపంచ దేశాల్లో గుర్తింపు పొందిన గద్దర్ రచనలు, ఆట, పాటలు సమాజం ఉన్నంతవరకు ఉంటాయని అన్నారు. నిమ్నజాతుల అభివృద్ధి కోసం తన ఆటపాటను అంకితం చేసి జీవితాన్నే త్యాగం చేసిన గద్దర్ సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, ప్రముఖ న్యాయవాది ముక్కెర రాజు, సామాజిక కార్యకర్త రవీంద్ర రావు, ప్రజా సంఘాల నాయకులు రొంటాల బాబు, మార్త రవీందర్, జర్నలిస్టులు కాయిత రాములు, ఆంజనేయస్వామి, మాడుగుల ఓదెలు, తునికి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. బాబ్జి కళాబృందం ఆలపించిన గీతాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

# ప్రతీ ఉద్యోగికి ఏదో ఒక రోజు పదవీ విరమణ అనివార్యం

**- శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి**
**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**
**- ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులను సన్మానించిన సిపి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



ప్రతీ ఉద్యోగికి ఏదో ఒక రోజు పదవీ విరమణ అనివార్యమని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి, ఉద్యోగ విరమణ పొందిన ఎఆర్ ఎసిపి ఎస్.సుందర్ రావు, మహిళా సబ్ ఇన్స్పెక్టర్ శారదలను రామగుండం పోలీస్ కమిషనరేట్లో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ పాల్గొని పదవీ విరమణ పొందుతున్న వారి కుటుంబ సభ్యులతో కలిసి శాలువా కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితుల నందు సంఘ విద్రోహశక్తులతో పోరాడి కీలకంగా విధులను నిర్వర్తించి ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణమైన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలిపారు. పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి తెలిపారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. పదవీ విరమణ పొందిన అధికారులను ప్రభుత్వ వాహనంలో ఇంటి వరకు సాగనంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, ఎఓ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు వామన మూర్తి, సంపత్, ఆర్ఎస్ఐలు ప్రవీణ్ కుమార్, సరిత, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం, స్వామి, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేయాలి

**- టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేయాలని టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి పిలుపునిచ్చారు. సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని వకీలుపల్లి మైన్ టిబిజికెఎస్ నూతన ఫిట్ కమిటీ ఏర్పాటు కోసం ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాదాసు రామ్మూర్తి మాట్లాడుతూ కార్మికుల సమస్యల పట్ల స్పష్టమైన అవగాహన కలిగిన కార్మిక సంఘం టిబిజికెఎస్ అని, జాతీయ సంఘాలు పోగొట్టిన అనేక హక్కులను టిబిజికెఎస్ గుర్తింపు సంఘంగా గతంలో తిరిగి సాధించిందని అన్నారు. టిబిజికెఎస్‌ను మరింత బలోపేతం చేసేందుకు కార్మిక వర్గం కలిసి రావాలని, నూతన కమిటీ కార్మికులకు అనునిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వారి సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలని అన్నారు. అనంతరం నూతన కమిటీ సలహాదారులుగా అవుల రాములు, సిరిశెట్టి రాములు, రాజారాం, బిక్షపతి, ఖాసీం, ఫిట్ సెక్రటరీ వెంకటేశం, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ శ్రావణ్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజు, టెక్నికల్ ఇన్‌ఛార్జి గంగాఇధర్, ట్రెజరర్ మనోజ్, ఆర్గనైజర్స్ గౌరీ శంకర్, ప్రశాంత్, అజయ్, సుజిత్ రెడ్డి, రిలేడి ఇన్‌ఛార్జి రాంచరణ్‌లతోపాటు పలువురిని ఎన్నుకున్నారు.

## ధర్మారం జడ్పిహెచ్ఎస్ విద్యార్థులకు సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



మండల స్థాయి వాలీబాల్, ఖోఖో టోర్నమెంట్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన మండలంలోని ధర్మారం జడ్పిహెచ్ఎస్ విద్యార్థులను ఎబివిపి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగాసన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి కొనరావుపేట మండల అధ్యక్షుడు మిర్యాలకర్ బాలాజీ విద్యార్థులను శాలువా కప్పి సత్కరించి అభినందించారు. పిల్లలు మొబైల్ ఫోన్లను వదిలి మైదానంలోకి రావాలనే ఆలోచనతో ఇలాంటి పోటీలను నిర్వహించడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆసరి దేవరాజు, కోశాధికారి మైలారం వెంకటేష్, కిషన్, అభిషేక్, విజయ్, టీం కెప్టెన్ సన్నీ, శివ సాయి, కౌశిక్, తంగళ్ళపల్లి గణేష్, శ్రీకర్, అరవింద్, స్వాగత్ తదితరులున్నారు.

## పదవీ విరమణ పొందిన కార్మికునికి సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 1వ గనిలో జనరల్ మజ్దూర్ లెసెట్టి మల్లయ్య పదవీ విరమణ చేసిన సందర్భంగా శుక్రవారం యాజమాన్యం గనిపై సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. కార్యక్రమంలో గని మేనేజర్ రమేశ్, సేఫ్టీ ఆఫీసర్ శ్రీనివాస్, వెల్ఫేర్ ఆఫీసర్ ఎగ్బాల్ షరీఫ్ పాల్గొని మల్లయ్య దంపతులను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి 1వ ఇంక్లైన్ పిట్ సెక్రటరీ మానాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఎ.సురేష్, నాయకులు నేరేళ్ళ తిరుపతి, గన్నేర్ల చెంద్రయ్య, నరేశ్, ఏగోళపు శంకర్, కొప్పుల లింగయ్య, సర్దార్, సంపత్ రావు తదితరులు పాల్గొని మల్లయ్య దంపతులకు పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపి, శేష జీవితం ఆనందంగా, ఆరోగ్యం గా ఉండాలని ఆకాంక్షించారు.

## త్రాగునీటి సరఫరాపై సమీక్ష సమావేశం


ప్రభాతవార్త ఎలిగేడు:



ఫిబ్రవరి 1 నుండి 10 వరకు త్రాగునీటి సరఫరా పై స్పెషల్ డ్రైవ్ చేసి వేసవిలో మంచినీటి సరఫరా పై శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో భాస్కరరావు అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా సమస్యలపై యాక్షన్ ప్లాన్ తయారుచేసి వేసవిలో ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు ఈ సమావేశంలో మిషన్ భగీరథ డి ఈ సతీష్ ఎంపీ ఓ అరిఫ్ హుస్సేన్ గ్రిడ్ డి ఈ సూర్య తేజ లతోపాటు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ మున్సిపల్ కమీషనర్‌గా మహమ్మద్ నియాజ్

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



సుల్తానాబాద్ నూతన మున్సిపల్ కమిషనర్ గా మహమ్మద్ నియాజ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరిం చారు. సుల్తానాబాద్ మున్సి పల్ లో గత కొన్ని రోజులుగా కమిషనర్ స్థానం ఖాళీగా ఉండడంతో పెద్దపల్లి కమిషనర్ ఆకుల వెంకటేష్ కు అదనపు బాధ్యతలు అప్పగించారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ నియాజ్ కు సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ గా నియమించడంతో మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ కు మేనేజర్ అలీముద్దీన్ తోపాటు కార్యాలయ సిబ్బంది పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# పెద్దపల్లి వార్త

## లింగ నిర్ధారణ చట్టం పైన అవగాహన సదస్సు

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో లింగ నిర్ధారణ చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ ఆడపిల్లల సంరక్షణ, లింగ నిర్ధారణ, అస్పృశ్యత, బాలల హక్కులు, చట్టాలు, మహిళల హక్కులు, అలాగే బేటి బచావో బేటి పడావో యొక్క ముఖ్య ఉద్దేశం వివరిస్తు, అంగన్వాడీ సేవలను, బాల్య వివాహాలను అరికట్టాలని, ఆడపిల్లల పట్ల వివక్షత చూపవద్దని, చైల్డ్ హెల్ప్ లైన్, సఖి సేవలు, సీనియర్ సిటిజన్స్, పని ప్రదేశాల్లో మహిళల పైన జరుగుతున్న దాడులకు సంబంధించిన చట్టం, ఋతు క్రమం, సైబర్ నేరాలపై, మాదక ద్రవ్యాలు, అత్యవసర సమయంలో అవసరమయ్యే హెల్ప్ లైన్ నెంబర్ లపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సంపత్ రెడ్డి, సిహెచ్ఓకలీముద్దీన్, హెల్త్ సూపర్వైజర్ వసంత, ఏ.ఎన్. ఎం లు శారద, సరిత, రమాదేవి, కవిత, ఆశావర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్ఎఫ్‌సిఎల్ డబ్ల్యూఎల్ఎం ఆపరేటర్ల నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్)



కర్మాగారంలో డబ్ల్యూఎల్ఎం ఆపరేటర్ల నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డబ్ల్యూఎల్ఎం ఆపరేటర్లు మాట్లాడుతూ కాంట్రాక్టర్ వద్ద మెప్పు పొందేందుకు సూపర్ వైజర్ హౌజ్ కీపింగ్ కార్మికులు చేసే పని ట్రాక్ క్లీనింగ్‌ను తమను చేయాలని ఆపరేటర్లపై ఒత్తిడి తెచ్చారని తెలిపారు. దీంతో తాము ఆ పని తమది కాదని తెలిపి, పని చేసేందుకు ఒప్పుకోకపోవడంతో కర్మాగారం నుంచి తమను పంపేశారని చెప్పారు. ట్రాక్ క్లీనింగ్ తమ పని కాదని అన్నందుకు తమను కర్మాగారం నుంచి పంపేయడం ఏంటని ప్రశ్నించారు. అంతేగాకుండా ఆపరేటర్లు క్షమాపణ లెటర్‌తో వస్తేనే పనుల్లోకి అనుమతిస్తామని అంటున్నారని, ఇది సరైన విధానం కాదని, తమది కాని పనిని తమతో చేయించాలనుకోవడమే శ్రమదోపిడీ అంటే, తాము ఎలాంటి తప్పు చేయనప్పటికీ క్షమాపణ లెటర్‌తో రావలనటం ఇదేక్కడి న్యాయమని ఆపరేటర్లు ప్రశ్నించారు. తమకు సంబంధం లేని పనిని తమతో చేయించాలనుకోవడం, చేయనందుకు కర్మాగారం నుంచి పంపేడయం పట్ల ఆర్ఎఫ్‌సిఎల్ అధికారులు స్పందించి సదరు సూపర్ వైజర్‌పై చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఎంతవరకైనా వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

## డిప్యూటీ కమిషనర్ గా నాయిని బాధ్యతలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ గా నాయిని వెంకట స్వామి భాద్యతలు స్వీకరించారు. డోర్నకల్ మునిసిపల్ కమీషనర్ గా పని చేస్తున్న ఆయనను రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ గా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# అభివృద్ధికి నోచుకోని చొప్పదండి మున్సిపాలిటీ

### పేరే మారింది తప్ప అభివృద్ధి శూన్యం ..

### బిజెపి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్



**చొప్పదండి ప్రభాతవార్త** మేజర్ గ్రామపంచాయతీ నుండి చొప్పదండి మున్సిపాలిటీగా పేరే మారింది తప్పితే ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదని బిజెపి చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చొప్పదండి మేజర్ గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా మారి 7 సంవత్సరాలు పూర్తయిన అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందాన ఉందని ఆయన ఎద్దేవా చేసారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 5 సంవత్సరాలు అధికారంలో ఉండి ఈ చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే బిఆర్ఎస్ చైర్మన్ బిఆర్ఎస్ అయి ఉండి చేసిన అభివృద్ధి ఏదైనా ఉందంటే ప్రజలపై పన్నుల భారం మోపడమే తప్ప మరేమీ లేదన్నారు, సెంట్రల్ లైటింగ్ తో మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దుతామని మధ్యలోనే పనులు నిలిపివేయడంతో నిత్యం ప్రజలు దుమ్ము, ధూళి బారినపడి అనారోగ్యాలకు గురవుతున్నారని , రోడ్ మొత్తం గుంతలుగా మారి ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. పట్టణంలో పారిశుద్ధం కుంటుపడిన మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తయిన చొప్పదండి స్థానిక ఎమ్మెల్యే చొప్పదండి మున్సిపాలిటీని అభివృద్ధి చెయ్యడంలో విఫలమయ్యారని, తక్షణమే సెంట్రల్ లైటింగ్ పనులను పూర్తి చేసి పట్టణమంతా ఎక్కడ మట్టి రోడ్లు లేకుండా సీసీ రోడ్లు వేయించి మున్సిపాలిటీని అభివృద్ధి చేయాలన్నారు.

## ఉద్యోగాన్ని బాధ్యతగా గుర్తించి సేవలు అందించాలి..

### ఎస్సార్ కళాశాల ప్రిన్సిపల్ కల్వకుంట్ల రామకృష్ణ



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త** ప్రతి ఒక్కరూ ఉద్యోగాన్ని బాధ్యతగా గుర్తించి సేవలను అందించాలని కరీంనగర్ నగరంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ కల్వకుంట్ల రామకృష్ణ అన్నారు ఈ మేరకు ఎస్సార్ కళాశాలలో అమ్రాజీ శంకరమ్మ పదవి విరమణ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు 15 సంవత్సరాల సుదీర్ఘకాలం ఎస్ ఆర్ ఆర్ లోనే బాధ్యత యుతంగా ఉద్యోగ విధులను నిర్వర్తించి అమ్రజి శంకరమ్మ మంచి గుర్తింపును తెచ్చుకున్నారని వారు అందించి సేవలను కొనియాడుతూ ప్రశంసించారు తన 25 సంవత్సరాల సర్వీసులో ఎక్కువ కాలం ఎస్ఆర్ఆర్ లోనే ఉద్యోగ బాధ్యతలను నిర్వహించి అందరిలో తలమానికంగా ఉందని అన్నారు వారి శేష జీవితం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు ఈ సందర్భంగా అధ్యాపక బృందం ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో అన్ని శాఖల హెచ్వోడీలు అధ్యాయక బృందం పాల్గొన్నారు శంకరమ్మ కొడుకు కోడలు శ్రీనాథ్ సౌమ్య, సంబోజి నరసయ్య సంభోజి శ్రీనివాస్ సంబోజి మంజుల మల్లికార్జున్ కునమల తార మోగురంలక్ష్మి స్వప్న రమేష్ కోదాటి దేవేంద్ర లక్ష్మణ్ సంబో జి పద్మ మోగురం పుష్పలత శ్రీధర్ దొంత శైలజ సురేందర్ శోభ రవీందర్ యశోద మల్లేశం కేశవులు తదితరులు పాల్గొన్నారు

## కార్యకర్తల బలమేంటో ఎన్నికల్లో చూపించాలి

### – బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ



**వేములవాడ, ప్రభాతవార్త.** గడిచిన ఏడాది కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అబద్ధాలు చెప్పి చెప్పి మరింత బలహీన పడిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతారని, ప్రతి కార్యకర్త తన బలమేంటో చూపించాల్సిన సమయం ఆసన్నమైందని బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినర్సింహ రావు అన్నారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 6 గ్యారెంటీలతో ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గడిచిన కాలంలో ప్రజలకు అబద్ధా చెప్పి చెప్పి... చివరికి చేసింది ఏం లేదని, ముఖ్యంగా రైతు భరోసా ఇస్తామని నమ్మబలికి తీరా సమయానికి వాయిదాల మీద వాయిదాలు వేస్తూ ఏడాది కాలం పూర్తి చేసి, మరో ఏడాది కాలానికి ఏం చెప్పాలో ఆలోచనలో పడిందని అన్నారు. ఒకే ఒక్క హామీ అమలు చేసి, మిగతా గ్యారెంటీల సంగతి ఏంటని ప్రశ్నించే కార్యకర్తలను, నాయకులను ఏదో ఒక కారణం చూపి అరెస్ట్ చేయిస్తున్నారే తప్పా... అభివృద్ధి జరిగిందేమీ లేదని అన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలను తక్కువ అంఛనా వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తల బలమేంటో వాళ్లు చూపిస్తారని అన్నారు. గెలుపే లక్ష్యంగా పని చేసి వచ్చే పంచాయతీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలోని ప్రతీ ఒక్క కార్యకర్తకు తనవంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. అందరూ కలిసి ఒకే చోట చేరి ఈ విధంగా మాట్లాడుకొని సమష్టిగా రాణిస్తే విజయం మన సొంతమవుతుందని అన్నారు. ఈ సమావేశంలో సెస్ డైరెక్టర్ హరి చరణ్ రావు, మాజీ జడ్పిటిసి మేకల రవి, సీనియర్ నాయకులు బూర బాబు, ఆర్‌సి రావు, తాజా మాజీ సర్పంచ్‌లు రేగులపాటి రాణి, స్వయం ప్రభ, వెంకట రమణ రావు, రాసూరి రాజేశం, జిల్లా కో ఆర్డినేటర్ వనపట్ల సందీప్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులున్నారు.

## పౌర హక్కుల దినోత్సవంను బహిష్కరించిన గ్రామస్తులు



**కొనరావుపేట, ప్రభాతవార్త.** కొనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవంను గ్రామస్తులు, యువకులు బహిష్కరించారు. అయితే కార్యక్రమంలో ఆర్ఐ రజనీ, ఎండిపిఓ శంకర్ రెడ్డి, పోలీస్ కానిస్టేబుల్ పరమేశ్వర్ మాత్రమే పాల్గొన్నారు. దీంతో కార్యక్రమాన్ని గ్రామస్తులు, యువకులు బహిష్కరించి మాట్లాడారు. ఎప్పుడూ పౌర హక్కుల దినోత్సవం ఏ గ్రామంలో నిర్వహించిన పూర్తిగా అధికారులు రావడం లేదని, చాలా మంది అధికారులు గైర్హాజరవుతున్నారని, దళితులకు అవగాహన కల్పించడానికి పౌర హక్కుల దినోత్సవాన్ని ఒక వైపు ప్రభుత్వం నిర్వహిసు_ంటే పాల్గొని అవగాహన కల్పించాల్సిన అధికారులే గైరాహజరైతే కార్యక్రమం నిర్వహించడం దేనికని గ్రామస్తులు ప్రశ్నించారు. అన్ని శాఖల అధికారులు వస్తేనే పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి



**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి పట్టణ పరిధిలోని నవోదయ సమీపంలో జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో జగిత్యాల జిల్లాకు చెందిన ఒక మహిళ మృతి చెందారు ఈ మేరకుజగిత్యాల జిల్లా ధర్మపురికి చెందిన పసుపు నుటి భారతి(60) అనే మహిళ తన భర్త దుబ్బయ్య ను నగునూరు లోని హాస్పిటల్లో చూపించడానికి కొడుకు చంద్రశేఖర్ నడిపే బైక్ పై వెనకాల కూర్చొని వెళ్తున్న క్రమం లో చొప్పదండి లోని నవోదయ విద్యాలయం దగ్గర చంద్రశేఖర్ నడిపే బైకు కి మేక పిల్ల అడ్డంగా రావడంతో చంద్రశేఖర్ ఆకస్మాత్తుగా బ్రేకులు వేశారు భారతి రోడ్డు మీద పడిపోయింది దింతో భారతి తల ముందు భాగంలో బలమైన దెబ్బ లు తగిలాయి దింతో స్థానికులు చికిత్స కోసం108 లో ప్రభుత్వ అసుపత్రికి తరిలించగా అప్పటికే ఆమే మరనించినట్లు వైద్యులు తెలిపినట్లు పోలీసులు తెలిపారు భారతి రెండవ కుమారుడు పసుపునూటి రాజశేఖర్ పిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు చొప్పదండి ఎస్ఐ గొల్లపల్లి అనూష తెలిపారు.

# చొప్పదండి వార్త



## రిలయన్స్ డ్రాయింగ్ పోటీల్లో సరస్వతి ప్రతిభ

రామడుగు ప్రభాతవార్త :



కరీంనగర్ పట్టణంలోని రిలయన్స్ ఇండియా చేంజ్లర్నింగ్ అకాడమీ ఫర్ సాఫ్ట్ స్కిల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రాయింగ్, రూబిక్ క్యూబ్ పోటీల్లో రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటినట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. డ్రాయింగ్ పోటీల్లో వీర వర్షిని బంగారు పతకం సాధించగా ఉప్పు అన్విత, వంగపల్లి విహాస కన్సోలేషన్ బహుమతులు, రూబిక్ క్యూబ్ లో బుర్ర కార్తీక్, ధైవాల రాము, ధైవాల ప్రనిష్, ఉప్పు హరికుమార్, బొల్లబత్తిని అక్షిత్ కన్సోలేషన్ బహుమతులు సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్, కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం విద్యార్థులను అభినందించారు.

## వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి..

### సిహెచ్ఓ వెంకటస్వామి



**చొప్పదండి ప్రభాతవార్త** విద్యార్థులు వ్యాధులు సోకకుండా తగు జాగ్రత్తలను తీసుకోవాలని చొప్పదండి ప్రభుత్వ ఆసుపత్రి సిహెచ్ఓ వెంకటస్వామి విద్యార్థులకు సూచించారు ఈ మేరకు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగం శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన కుష్టి వ్యాధి పై విద్యార్థులకు అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు కుష్టి రహితసమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు విద్యార్థులు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు ఇంటి పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ సందర్భంగా విద్యార్థులతోని ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆసుపత్రి సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు

## గీత కార్మికునికి గాయాలు



**కొనరావుపేట, ప్రభాతవార్త.** కొనరావుపేట మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు ఏగోలపు మల్లేశం గౌడ్ అనే గీత కార్మికుడు గాయపడ్డాడు. కల్లు గీసేందుకు శుక్రవారం ఈత చెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు కింద పడటంతో ఆయనకు గాయాలు అయ్యాయి. వెంటనే ఆయన్ని సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయపడ్డ గీత కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం అధ్యక్షులు నేరెళ్ల నారాయణ కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికలే మన లక్ష్యం కావాలి

**-చల్మెడ లక్ష్మీ నరసింహారావు**

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:**



స్థానిక సంస్థల ఎన్నికలే మన ప్రధాన లక్ష్యం కావాలని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు అన్నారు వేములవాడ అర్బన్ మండల పరిధిలోని అన్ని గ్రామాల ముఖ్య ప్రజా ప్రతినిధులు, కార్యకర్తల తో ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన ఏడాది కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అబద్ధాలు చెప్పి చెప్పి మరింత బలహీన పడిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్తారని, ప్రతి కార్యకర్త తన బలమేంటో చూపించాల్సి న సమయం ఆసన్నమైందని అన్నారు. 6 గ్యారంటీల తో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గడచిన కాలంలో ప్రజలకు అబద్ధాలు చెప్పి చెప్పి... చివరికి చేసింది ఏం లేదని, ముఖ్యంగా రైతు భరోసా ఇస్తామని నమ్మబలికి తీరా సమయానికి వాయిదాల మీద వాయిదాలు వేస్తూ ఏడది కాలం పూర్తి చేసి.... మరో ఏడాది కాలానికి ఏం చెప్పాలో ఆలోచనలో పడిందన్నారు. ఒకే ఒక్క హామీ అమలు చేసి.. మిగతా గ్యారెంటీ ల సంగతి ఏంటని ప్రశ్నించే కార్యకర్తలను, నాయకులను ఏదో ఒక కారణం చూపి అరెస్టు చేపిస్తున్నారే తప్ప... అభివృద్ధి జరిగింది ఏమీ లేదన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలను తక్కువ అంచనా వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కార్యకర్తల బలమేంటో వాళ్లకు చూపించాలని అన్నారు. గెలుపే లక్ష్యంగా పనిచేసే వచ్చే పంచాయతీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్తకు తన వంతు సహాయ సహకారం అందిస్తానన్నారు. ఈ సమావేశంలో సెస్ డైరెక్టర్ హరి చరణ్ రావు, మాజీ జెడ్పిటిసి మేకల రవి, సీనియర్ నాయకులు బూర బాబు, ఆర్ సి రావు, తాజా మాజీ సర్పంచులు రేగులపాటి రాణి, స్వయంప్రభ, వెంకట రమణారావు, రాసురి రాజేశం, జిల్లా కోఆర్డినేటర్ వనపట్ల సందీప్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, బి ఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## వేములవాడ ఏరియా ఆసుపత్రిలో సాధారణ కాన్పు కోసం యోగ క్లాస్‌లు



వేములవాడ రూరల్ ప్రభాతవార్త: వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి లో గర్భిణీ స్త్రీలు సులభంగా సాధారణ కాన్పు అయ్యేందుకు తోడ్పడే వివిధ రకాల యోగాసనాలను ఆయుష్ విభాగానికి చెందిన యోగ శిక్షకుడు ఎలిగేటి కృష్ణ అభ్యాసన చేయించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరిండెంట్ పెంచలయ్య మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలే కాకుండా ఆసుపత్రికి వచ్చే ఇతరులు కూడా ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రస్తుతం ఆసుపత్రి సిబ్బంది కూడా విడతల వారీగా యోగ శిక్షణ పొందుతున్నారనీ, బద్ధసనం, మల ఆసనం, సేతు బంధ ఆసనం, వీర బద్రాసనం, ఉష్ట ఆసనం, అనులోమ విలోమ ప్రాణాయానం, ఉద్గీత్ ప్రాణాయామం మరియు ధ్యానం తదితర ఆసనాలను వేయిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి అవకాశాన్ని జిల్లాలో ఉన్న గర్భిణీ స్త్రీలు వినియోగించుకోవాలని కోరారు.

## పౌర హక్కులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

**డిప్యూటీ తాసిల్దార్ యాదగిరి**

**రుద్రంగి ప్రభాత వార్త:**



పౌర హక్కులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ తాసిల్దార్ యాదగిరి అన్నారు. పౌర హక్కుల దినోత్సవం పురస్కరించుకొని రుద్రంగి మండలం బడితండా గ్రామ పంచాయితీలో డిప్యూటీ తాసిల్దార్ యాదగిరి ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశానుసారము పౌరహక్కుల దినోత్సవం నిర్వహించడం జరిగిందని, భారతరాజ్యాంగం ప్రజలందరికి సమానమైన హక్కులు కల్పించడం జరిగిందన్నారు. పౌర హక్కులకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే అధికారులతో చర్చించి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. కులం పేరుతో దూషించవద్దని, ఎవరైనా కులవివక్ష పాటించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామకృష్ణ, నాయకులు గజన్లాల్, రాందాస్, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు సన్మానం

**వేములవాడ, ప్రభాతవార్త.**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న స్థానాచార్యులు అప్పల భీమా శంకర శర్మ, పర్యవేక్షకులు తిరుపతి రావు, జూనియర్ అసిస్టెంట్ కాసర్ల లక్ష్మయ్య, వాచ్‌మెన్ రేగుల రవీందర్‌లను శుక్రవారం ఆలయ ఓపెన్ స్లాబ్‌లో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు క్రమశిక్షణతోపాటుగా భక్తులతో స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారని అన్నారు. పదవీ విరమణ అనేది ప్రతీ ఒక్కరికి ఉంటుందని తెలిపారు. వారి భావి జీవితం సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, అర్చకులు, పదవీ విరమణ పొందిన వారి బంధువులు, పట్టణ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం బహిష్కరించిన ప్రజా సంఘాలు

**కొనరావుపేట, ప్రభాతవార్త:**



కొనరావుపేట మండలంలోని సుద్దాల గ్రామంలో నిర్వహించ శుక్రవారం తలపెట్టిన పౌర హక్కుల దినోత్సవంకు అధికారులు రాకపోవడంతో వారి నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ దళిత, ప్రజా సంఘాల నాయకులు సమావేశాన్ని బహిష్కరించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి నాగరాజు, బీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రజలకు తెలియజేసి చైతన్యం చేయాల్సిన అధికారులే దుమ్మా కొట్టడం వల్ల వారి సమస్యలను, వారి హక్కులను అసమానతలను ఎవరు ప్రజలకు తెలియజేస్తారని, ప్రతీ సమావేశాన్ని బహిష్కరిస్తున్న ఈ సంవత్సరం కూడా అధికారులు అలాగే రాకపోవడం వల్ల వారి నిర్లక్ష్యాన్ని వ్యతిరేకిస్తూ సివిల్ రైట్స్ డేను బహిష్కరించడం జరిగిందని తెలిపారు. దుమ్మా కొట్టిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిఎస్‌పి నాయకులు దొబ్బల నరేష్, దొబ్బల స్వామి, దళిత నాయకులు ఎర్రవెల్లి విజయ్, నరేష్, వంశీ, ప్రణీత్ తదితరులున్నారు.

## మురికిగా తయారైన మంచినీటి బావి

**- మూడు రోజులుగా గ్రామస్తుల ఇబ్బందులు**

**కొనరావుపేట, ప్రభాతవార్త.**



కొనరావుపేట మండలం కనగర్తిలో ప్రజలకు తాగునీరు అందిస్తున్న మంచినీటి బావిలో నీరంతా మురికిగా తయారైంది. గత మూడు రోజులుగా గ్రామంలో ఇళ్లకు మురికి నీరే సరఫరా అవుతుంది. మూడు రోజుల క్రితం గేట్‌వాల్‌లోని వాచర్ పోవడంతో నీరు తిరిగి వెళ్లడంతో బావిలోని నీరంతా మురికితో నిండిపోయింది. దీతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఈ నీటిని తాగితే డయేరియా, అలర్జీ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని భయపడుతున్నారు. ఈ విషయమై గ్రామ కార్యదర్శి కవితను వివరణ కోరగా, గేట్ వాల్ వాచర్ పోవడం వల్ల నీరు రివర్స్ వెళ్లడంతో మురికిగా మారిందని అన్నారు. గేట్‌వాల్‌కు మరమ్మత్తులు చేపడుతామని అన్నారు.

# వేములవాడ వార్త

## శివ ఆలయ నిర్మాణానికి స్థల విరాళం

**-ఎన్నారైని అభినందించిన గ్రామస్తులు**

**చందుర్తి జనవరి 31 ప్రభాతవార్త:**



చందుర్తి మండల కేంద్రంలో శివాలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన ప్రముఖ ఎన్నారై మోతే బాబు 25లక్షల విలువచేసే 200 గజాల స్థలాన్ని గ్రామస్తులకు శుక్రవారం అందజేశారు, మోతే బాబు గ్రామ అభివృద్ధికి ఇప్పటికే పెద్ద ఎత్తున కృషి చేశారు, బాబు ఇప్పటికే గ్రామంలో గౌతమ బుద్ధుడి విగ్రహం ఏర్పాటు చేశాడు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుద్ధ జల కేంద్రాన్ని అందజేశారు, గ్రామంలో విలువైన స్థలాన్ని ఆలయ నిర్మాణానికి అందజేయడంతో మోతే బాబును గ్రామస్తులు సన్మానించారు, ఈ సందర్భంగా స్థలానికి సంబంధించిన దస్త్రాలను గ్రామ నాయకులకు బాబు అందజేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు గో ట్టే ప్రభాకర్, పులి సత్యం గౌడ్, కత్తి తిరుపతి గౌడ్, పిట్టల బాబు, దారం చంద్రం, బుర్ర శ్రీనివాస్ గౌడ్, దేవుడి మల్లేష్, తోట శ్రీనివాస్, పులి నారాయణ, లింగంపల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నమిలిగుండు పల్లి గ్రామానికి 80 లక్షల నిధులు మంజూరు

**-హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు**

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:**



గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పని చేస్తున్నారని నమిలిగుండు పల్లి గ్రామ మాజీ సర్పంచ్ వంగపల్లి మల్లేశం అన్నారు, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నమిలిగుండు పల్లి గ్రామ అభివృద్ధిలో భాగంగా సిసి రోడ్డుకు 80 లక్షల రూపాయలు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, సీతక్క, పొన్నం ప్రభాకర్ , ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలభిషేకం చేసి, టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్ నిర్మాణం 25 ఏళ్ల కలని అన్నారు, రానున్న రోజుల్లో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రంగు వెంకటేశం, రూరల్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయిద్ అదిల్ పాషా, మాజీ సర్పంచ్ లు సోయినేని కరుణాకర్, బండ శ్రీనివాస్, బొద్దు రాములు, గోవర్ధన్ రెడ్డి, ఎడవెల్లి అనిల్, రూరల్ సోషల్ మీడియా ఇన్చార్జ్ ప్రభాకర్, హరినందన్, వెంకటేష్, లింగయ్య, పరశురాం, రాజు, శంకర్ భూమయ్య, నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జీవితఖైదు

– వెయ్యి రూపాయల జరిమానా

– తీర్పు ఇచ్చిన గోదావరిఖని అదనపు జిల్లా న్యాయమూర్తి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త. భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జీవిత ఖైదు విధిస్తూ గోదావరిఖని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు శుక్రవారం తీర్పునిచ్చారు. ముత్తారం మండలం ఖమ్మంపల్లికి చెందిన కన్నం స్వరూపను 22 సంవత్సరాల క్రితం జూలపల్లి గ్రామానికి చెందిన కోల తిరుపతికి ఇచ్చి వివాహం చేశారు. వీరికి కుమారుడు పవన్, కుమార్తె శృతి ఉన్నారు. కోల తిరుపతి నిత్యం స్వరూపను శారీరకంగా వేధిస్తూ కొట్టేవాడని, ఈ క్రమంలో నవంబర్ 6, 2020న ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో తిరుపతి తన భార్య స్వరూపను దిండుతో శ్వాస ఆడకుండా చేసి హత మార్చాడు. దీంతో మృతురాలి సోదరుడు కన్నం రాజేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి కమాన్‌పూర్ ఎస్ఐ శ్యాం పటేల్ కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టగా, అప్పటి గోదావరిఖని టూ టౌన్ సిఐ కె.లక్ష్మీనారాయణ గోదావరిఖని కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. అనంతరం గోదావరిఖని అదనపు జిల్లా న్యాయ స్థానంలో ఈ కేసు విచారణ జరుగగా, ప్రాసిక్యూషన్ తరుపున కమాన్‌పూర్ కోర్ట్ కానిస్టేబుల్ అశోక్, కోర్ట్ ల్యెజన్ ఆఫీసర్ కొత్తకొండ శంకర్, టూ టౌన్ ప్రస్తుత సీఐ కె.ప్రసాదరావు ఆధ్వర్యంలో 16 మంది సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టగా, కోర్టు పబ్లిక్ ప్రాసెక్యూటర్ జ్యోతి రెడ్డి ప్రాసిక్యూషన్ తరుపున తన వాధనలు వినిపించారు. నిందితునిపై నేరం రుజువు కావటంతో న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు నిందితుడు కోల తిరుపతికి జీవిత ఖ్యెదుతోపాటు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.

## ప్రభుత్వ అధికారిని బ్లాక్మెయిల్ చేసి 8 లక్షల 50 వేలు వసూలు ఇద్దరు నిందితులు అరెస్ట్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా పరిశ్రమల అధికారి యాదగిరిని బ్లాక్‌మెల్ చేసి రూ. 8.50 లక్షలు వసూలు చేసిన ఇద్దరు నిందితుల ను అరెస్టు చేసిరి మను తరలించినట్లు డీఎస్పీ రఘు చందర్ పేర్కొన్నారు జిల్లా కేంద్రంలోనీ పోలీస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.అయిదుగురి నిందితుల్లో మరో ముగ్గురు పరారు..పరిశ్రమల అధికారి యాదగిరి కి లంచం ఇస్తున్నట్లుగా వీడియో తీసి గత కొంతకాలంగా దఫధఫాలుగా అధికారి నుంచి డబ్బులు తీసుకుంటున్న మాట. కొద్దిరోజుల తర్వాత అధికారాన్ని కిడ్నాప్ చేసి ఇంకా డబ్బులు కావాలని మేము రిపోర్టర్లను కాదు ఇంటలిజెన్స్ అధికారులు అని ఆస్తులు ఎక్కడెక్కడ ఉన్నాయో చెప్పు అని దాడి చేశారు. అనుమానం వచ్చిన బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ తరలించారు.

## బుగ్గారం మండలం ఎంపీటీసీ స్థానాలపై చిన్నపూర్ గ్రామం అసంతృప్తి

బుగ్గారం ప్రభాతవార్త:



జనవరి జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ఎంపిటిసి స్థానాలపై చిన్నాపుర్ గ్రామాన్ని వెల్గొండ గ్రామంలో కలిపినందుకు గాను ప్రజల నిరసన వ్యక్తం చేస్తూ ఈరోజు చిన్నపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది . అధికారులు పునరాలోచించి యధావిధిగా బుగ్గారం గ్రామంలోనే కలిపి ఉంచాలని అలాగా కుదరకపోతే చిన్నాపూర్ గ్రామం మరియు చందపల్లి గ్రామం ఒకటిగా ఎంపిటిసి. నియమించాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు.

## అంజు గౌడ్ మృతదేహానికి నివాళులర్పించిన జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మాజీ కౌన్సిలర్ అంజ గౌడ్ పార్థివ దేహానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్ని వాళ్ళు అర్పిం చారుకొత్తకొండ అంజ గౌడ్ గురువారం రోజున ప్రభుత్వ హాస్పి టల్ లో చికిత్స జరుగుతుండగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు అనంతరం చికిత్స జరుగుతున్న సమయంలో అంజ గౌడ్ మరణించగా శుక్రవారం రోజున వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

## గద్దర్ కు కళాకారులు ఘన నివాళి

మంథనిరూరల్ ప్రభాతవార్త:



ప్రజా యుద్ధ నౌక గద్దర్ 77 వ జయంతి సందర్భంగా మంథని పట్టణంలో కళాకారులు గాన నివాళి జోహార్లు అర్పించడం జరిగింది. శుక్రవారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌక్ లో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా గద్దర్ సేవలను పోరాటాలను కొనియాడుతూ పాటలు పాడుతూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు మంథని వెంకటస్వామి (ఢిల్లీ), దుబాస శ్రీనివాస్, చిలక సమ్మన్న, పులిపాక భావన, వడ్లకొండ రవి వర్మ, కోట మహేష్, నాగరాజు, మడిపల్లి దేవా, గొరింకల సురేష్ అంజలి, స్వరూప కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉస్మానియా ఆస్పత్రి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



హైదరాబాద్ గోషామహల్ లో ఉస్మానియా ఆసుపత్రి నూతన నిర్మాణాల శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండల కేంద్రంతో పాటు బడితండా గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మండల వైద్యాధికారి సంపత్తో కలిసి జిల్లా వైద్యాధికారి రజిత శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి రజిత మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జాతీయ కార్యక్రమాలపై ఆరోగ్య సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశామన్నారు. ఎప్పటికప్పుడు జాతీయ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు రేఖ, కార్తీక్, ఎఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవ ముగింపు

జగిత్యాల, టౌన్ ప్రభాత వార్త:




జగిత్యాల జిల్లా కేంద్రంలో జాతీయ రోడ్ భద్రత మసోత్సవ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న మై విలేజ్ షో గంగవ్వ, పాల్గొన్న ఇంచార్జ్ డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ ఏం.శ్రీనివాస్ ఈ సందర్భంగా పట్టణంలో కొత్త బస్ స్టాండ్ నుండి పాత బస్ స్టాండ్ వరకు పలు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ట్రస్మా అధ్యక్షులు శ్రీధర్ రావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం . వెంకన్న, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ సిహెచ్ రామారావు, ఏ అభిలాష్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీడీవో కు ఘన నివాళులు

ప్రభాత వార్త ఎలిగేడు :

పెద్దపెల్లి జిల్లా అంతరగామ మండల ఎంపీడీవో ఎంఏ అబ్దుల్ హలీం బుధవారం గుండెపోటుతో మృతి చెందడంతో శుక్రవారం ఎలిగేడు ఎంపీడీవో సిబ్బంది కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కరరావు ఎంపీఓ అరీపు హుస్సేన్ లతోపాటు గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు

# మంథని వార్త

## శుభకార్యంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

ముత్తారం, ప్రభాతవార్త.



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ వేడుకల్లో మాజీ జడ్పిటిసి, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్య క్షుడు చొప్పరి సదా నందం, ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహ ప్రవేశం చేసిన కాటారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్కం ప్రభాకర్ తదితరులున్నారు.

## వాహనదారులు ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలి

– ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్

ముత్తారం, ప్రభాతవార్త.



వాహనదారులు వాహనానికి సంబంధించి ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ సూచించారు. ముత్తారం మండల కేంద్రంలోని కాసర్ల గడ్డ వద్ద శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో వెళ్లే వారు తప్పనిసరి సీల్‌బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణి

రామగిరి ప్రభాతవార్త:



కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామ పంచాయతీ పరిధిలోని రాజాపూర్ లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం నోట్ పుస్తకాలు పంపిణి చేశారు. యైటింక్లైన్ కాలనీకి చెందిన లక్ష్మి బుక్ సెల్లర్ నిర్వాహకులు వరమణి లక్ష్మణ్ సోదరుడు వరమణి సత్యనారాయణ 13 వ వర్ధంతిని పురస్కరించుకుని విద్యార్థులకు నోట్ పుస్తకాలతో పాటు పెన్నులు, పెన్సిల్లు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం నోట్ పుస్తకాలు పంపిణి చేసిన లక్ష్మణ్ కు పాఠశాల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మేరుగు రాజమోళి, ఉపాధ్యాయులు మమత, సమతలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఎంపీటీసీ స్థానాన్ని ఏర్పాటు చేయాలని నిరసన

ఎండపల్లి ప్రభాత వార్త:



మండలంలోని చర్లపల్లి గ్రామానికి ప్రత్యేక ఎంపీటీసీ స్థానాన్ని ఏర్పాటు చేయాలని యువకులు నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 1579 మంది ఓటర్లు ఉన్నారని మా గ్రామాన్ని ప్రత్యేక ఎంపిటిసి స్థానం ఏర్పాటు చేయాలని, గతంలో ఉమ్మడి వెల్గటూర్ మండలంలో మా గ్రామాన్ని జగదేవ్ పేట గ్రామంలో కలిపి ఎంపిటిసి స్థానాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, అప్పుడు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు, ఇప్పుడు, ఎండపల్లి మండలం ఏర్పాటు అయ్యాక గెజిట్ విడుదల చేసింది దానిలో మా గ్రామాన్ని కొండాపూర్ గ్రామం తో కలుపుకొని ఎంపిటిసి స్థానం ఏర్పాటు చేయడం జరిగిందని దీనికి మేమందరం నిరసన తెలుపుతున్నామని, మా గ్రామ ప్రజలు నాయకులు అందరూ కలిసి కొండాపూర్ వద్దు చర్లపల్లి ముద్దు మా చెర్లపల్లి గ్రామానికి ప్రత్యేక ఎంపిటిసి స్థానం ఏర్పాటు చేయాలని , ఒకవేళ ప్రత్యేక స్థానం ఏర్పాటు చేయడం వీలు కాకపోతే మా రెవెన్యూ గ్రామమైన గుళ్ల కోట లో నైన కలిపి గుల్లకోట 1, 2 ఎంపీటీసీ స్థానాలు ,ఏర్పాటు చేయవలసిందిగా,కోరుతున్నాం అన్నారు. అనంతరం మండల అభివృద్ధి అధికారి జక్కుల శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలం ధర్మపురి కొత్తూరు గ్రామము టిఆర్ఎస్పి నాయకుడు చొప్పదండి సంతోష్ ఇటీవల ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించి అదే గ్రామానికి చెందిన నేరువట్ల సంజయ్ కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధర్మారం మండల కేంద్రానికి చెందిన సుతారి రామన్న ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించగా, మండల కేంద్రానికి చెందిన మూట పల్లె తిరుపతి,ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించిన, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెంట మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

ఎండపల్లి,ప్రభాతవార్త:



మండలంలోని ఉండేడ గ్రామంలో శుక్రవారం పోతు ప్రభాకర్ కూతురు పల్లవి కిషోర్ వివాహ వేడుకలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో, సినియర్ నాయకులు దొరిశెట్టి వెంకటయ్య ,మండల బీఆరెస అధ్యక్షులు సింహాచలం జగన్ ,ఎండపల్లి మాజీ సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి, శానబండ గ్రామ శాఖ అధ్యక్షులు గాధం భాస్కర్ , ఉప్పు రాజయ్య,బి ఆర్ ఎస్,నాయకులు అభిమానులు.పాల్గొన్నారు

## విద్యార్థినిలకు దేశభక్తి మానవత, నైతిక విలువలు పై అవగాహన

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వ ర్యంలోవిద్యార్థినిలకు దేశభక్తి, మానవతా,నైతిక విలువలు సమాజం, కుటుంబ బాధ్య తలు, పరీక్షల సమయంలో కలిగే భయాన్ని తొలగించడం వంటి అంశాలపై అవగాహన శిక్షణ తరగతులు నిర్వహించారు.లీడ్ ఇండియా ఫౌండేషన్ శిక్షణ మేనేజర్ శ్రీనివాస్ ఆచార్య మాట్లాడుతూ దేశంలో యువతీ యువకుల సంఖ్య 76 గా ఉందని వారిలో దాగి ఉన్న సృజనాత్మకత శక్తిని వెలికి తీసి వారిని గొప్ప మేధావులుగా, సంఘసంస్కర్తలుగా, విద్యావేత్తలుగా తీర్చిదిద్ది అబ్దుల్ కలాం ఆశయాలకు అనుగుణంగా మార్చడమే లీడ్ ఇండియా ఫౌండేషన్ ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి పద్మ, లీడ్ ఇండియా శిక్షకులు జక్కుల తిరుపతి చెన్నాడి రామకృష్ణారావు, రచన రమ్య రజిత పాల్గొన్నారు

## మహా కుంభమేళాలో గొల్లపల్లి వాసులు

గొల్లపల్లి ప్రభాతవార్త :



ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగరాజ్ లో మహాకుంభమేళాలో పాల్గొని పవిత్ర గంగాస్నానం ఆచరించడానికి తరలి వెళ్లిన గొల్లపల్లి వాసులు. 144 ఏళ్లకు ఒకసారి జరిగే మహా కుంభమేళా వ్యక్తి జీవిత కాలంలో ఒకేసారి వస్తుందన్న ఉద్దేశంతో జిల్లా నలుమూలల నుండి మహా కుంభమేళా జరిగే ప్రయాగ్‌రాజ్‌లో గంగా, యమునా, సరస్వతి నదుల సంగమం కావడంతో మహా కుంభమేళా సమయంలో పవిత్ర నదుల్లో స్నానం చేస్తే.. సమస్త పాపాలు నశించి, మోక్షం లభిస్తుందన్న నమ్మకంతో ప్రజలు వివిధ ప్రయాణ సాధనల ద్వారా కార్లు, టూర్ ప్యాకేజీలు ద్వారా తరలి వెళ్తున్నారు. గొల్లపల్లి మండలానికి చెందిన పలువురు మహా కుంభమేళాలో పవిత్ర గంగా స్నానం ఆచరించి వివిధ ఆలయాలలో దర్శనం చేసుకున్నారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేశారని వారు తెలిపారు వెళ్లిన వారిలో వల్లెర్ల గంగాధర్ బృందం అన్నారు

## వివాహ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి

ఎండపల్లి ప్రభాత వార్త:



మండలంలోని ఉండేడ గ్రామంలో శుక్రవారం పోతు ప్రభాకర్ కూతురు పల్లవి కిషోర్ వివాహ మహోత్సవం లో ప్రభుత్వ విప్,ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో, పీసీసీ కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి, బాలసాని మల్లేశం, కందికట్ల రాజేష్, గుండ సదానందం, ఆవుల తిరుపతి, గంధం లద్దు, పోతు సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు.పాల్గొన్నారు .

## ఘనంగా మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్టాపన

చందుర్తి జనవరి 31 ప్రభాతవార్త:

చందుర్తి మండలం సనుగుల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్టాపన అత్యంత ఘనంగా జరిగింది, రేణుక ఎల్లమ్మ సిద్ధిగం కార్యక్రమం త్వరలో జరుగుతున్న నేపథ్యంలో గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మల్లికార్జున స్వామి ఆలయాన్ని నిర్మించి స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గౌడ అధ్యక్షులు బొల్లిపెల్లి నాగయ్య గౌడ్, ఏగోలం శ్రీనివాస్ గౌడ్,జవ్వాజి నాగరాజు గౌడ్,కత్తి తిరుపతి గౌడ్,బొడిగె అనిల్ గౌడ్,నేరళ్ల పర్శరాములు, బొల్లిపెల్లి మధు, ఏగోలం ప్రభాకర్,నేరళ్ల రాజు,పల్లి సతీష్,ఏగోలం నాగయ్య, మల్యాల పరశురాములు, బొల్లిపెల్లి మహేష్,ఏగోలం మల్లేశం,పల్లి మహేష్, బొల్లిపెల్లి చిరంజీవి,ఏ గోలం నరేష్, గణేష్, నాగరాజు, ప్రశాంత్,మధు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## పాతగూడూర్ ఎంపీటీసీ స్థానాన్ని యధావిధిగా కొనసాగించాలి

-రెండు గ్రామాల ప్రజల అసహనం

ఎండపల్లి ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన ఎండపల్లి మండలం లో 8 మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలతో మండల ప్రజా పరిషత్ ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. ఈ గెజిట్ లో పాత గూడూర్, రాజారాంపల్లి గ్రామాలను కలుపుకొని ఒక మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం గా ఏర్పాటు చేశారు. కాగా ఉమ్మడి వెల్గటూర్ మండలంలో పాత గూడూర్ ఎంపీటీసీ నియోజకవర్గం ఎలా ఉందో, అలాగే కొనసాగించాలని,గతంలో ఎంపిటిసి నియోజకవర్గ కేంద్రంగా ఉన్న రాజారాంపల్లితో తమ గ్రామాన్ని కలపడం సరికాదని గ్రామస్తులు ఆరోపిస్తూ,ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై శుక్రవారం పాత గూడూరు గ్రామస్తులంతా జిల్లా కలెక్టర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్, మండల పరిషత్ అధికారులు స్పందించి మా పాత గూడూర్ ఎంపీటీసీ నియోజకవర్గాన్ని యధావిధిగా పాత పద్ధతి (పాత గూడూర్,సూరారం) గానే కొనసాగించాలని గ్రామస్తులంతా కోరుతున్నారు.అలాగే పాత గూడూరు ,రాజారాంపల్లి కలిపి ఎంపిటిసి స్థానం కేటాయించడం పై రెండు గ్రామాల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## భక్తి శ్రద్ధలతో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్ లో గల వాసవి మాత ఆలయంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు చాడ సత్తయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు హోమం నిర్వహించారు. వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వాసవి మాత ఆలయంలో వేద పండితులు ఆత్మార్పణ పూజలను ఘనంగా నిర్వహించారు ఉదయం ఆర్యవైశ్య భవన్ లో మహిళలు, మాతలు వాసవి మాతకు పాలాభిషేకం, హోమం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి ఆలయ ఆవరణలో దీపాలంకరణ చేశారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ బిసి సంక్షేమ సంఘం మండల కమిటీ నియామకం

కొనరావుపేట, ప్రభాతవార్త.



జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మ్యాకల పరశురాం, మండల అధ్యక్షుడు కీసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొనరావుపేట నూతన మండల కమిటీని నియమించారు. ప్రధాన కార్యదర్శిగా వీరబోయిన తిరుపతి యాదవ్, ఉపాధ్యక్షులుగా వంగల భూమేష్ గౌడ్, కార్యదర్శిగా బోయిన శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారికి నియామకపు ఉత్తర్వులను అందజేశారు. అంతరం మాట్లాడుతూ నూటికి 55శాతం బిసిలకు ఇప్పటి వరకు మంత్రిత్వ శాఖ లేదని, బిసిలకు ఎమ్మెల్యే స్థానాలకు ప్రత్యేక రిజర్వేషన్ స్థానాలు ఇప్పటి వరకు లేవని, చట్ట సభల్లో బీసిలు ఉన్నప్పుడే విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో తమ వాటా తమకు దక్కే అవకాశాలు ఇప్పటికైనా సాధించుకుందామని పిలుపునిచ్చారు. బిసిలంతా ఏకతాటిపైకి రావాలని, బిసి హక్కుల కోసం పోరాటం చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బిల్లా వెంకట్, రాములు తదితరులున్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలి

**-కలెక్టర్ పమేలా సత్పతి**
**-ఎస్ఆర్ఆర్ కాలేజ్ నుంచి సర్కస్ గ్రౌండ్ వరకు హెల్మెట్ ర్యాలీ**
**-ముగిసిన రోడ్డు భద్రత మాసోత్సవం**

కరీంనగర్,ప్రభాతవార్త:





వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవం ముగింపు కార్యక్రమంలో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్ఆర్ఆర్ కాలేజ్ గ్రౌండ్ లో జెండా ఊపి హెల్మెట్ ర్యాలీని రోడ్ సేఫ్టీ చైర్ పర్సన్, కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం గీతా భవన్ వద్ద ఉన్న సర్కస్ గ్రౌండ్ వరకు హెల్మెట్లు ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్కస్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. అతివేగంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారిన పడవద్దు అన్నారు. వాహనదారులు తమపై ఆధారపడిన కుటుంబ సభ్యులను గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై ప్రతినెల అవగాహన కల్పించాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. ఇందుకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తామని పేర్కొన్నారు. అనంతరం సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నగర పాలక కమిషనర్ చాహత్ బాజ్ పేయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీటీసీ పురుషోత్తం, డీటీఓ శ్రీకాంత్ చక్రవర్తి, రాజన్న సిరిసిల్ల జిల్లా డీటీవో లక్ష్మణ్, ఎంవీఐలు రవికుమార్, వంశీధర్, ఏఎంవీఐలు హరిత యాదవ్, స్రవంతి, ఆర్టీసీ, ఎక్సైజ్ శాఖ, ట్రాన్స్ పోర్ట్ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, సిబ్బంది, పలువురు వాహనదారులు, ఎన్ సి సి కేడేట్లు పాల్గొన్నారు.

## జిల్లాలోని ప్రజలందరికీ బ్యాంకింగ్ సేవలందేలా చర్యలు

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-బ్యాంకర్లతో డిసిసి డిఎల్ఆర్సి సమావేశం**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లాలోని ప్రజలందరికీ బ్యాంకింగ్ సేవలందేలా చర్యలు చేపట్టాలని బ్యాంకర్లను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి బ్యాంకర్లతో డీసీసీ, డీఎల్ఆర్సి సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ మాట్లాడుతూ, బ్యాంకుల ద్వారా ప్రజలకు అందే రుణాలు పెరగాలని, జిల్లాలో డిసెంబర్ 31 నాటికి క్రెడిట్ డిపాజిట్ నిష్పత్తి 102శాతం ఉందని, జిల్లాలో ప్రతి బ్యాంకు సిడి నిష్పత్తి పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని రైతులకు పంట రుణాల క్రింద 1864 కోట్లు పంపిణీ చేయడం లక్ష్యం కాగా డిసెంబర్ చివరి నాటికి 1037 కోట్ల పంపిణీ చేశామని, పెండిరగ్ లక్ష్యాన్ని చివరి క్వార్టర్ లో యాసంగి పంటకు పూర్తి చేసేందుకు కృషి చేయాలని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తూ పంట పెట్టుబడి కోసం పంట రుణాలు బ్యాంకుల నుంచి మాత్రమే తీసుకునేలా చూడాలని అన్నారు. రైతు రుణ మాఫీ సంబంధించి 54 ఖాతాలలో సొమ్ము జమ జరిగినా రైతులకు అందించడంలో ఆలస్యం వల్ల రుణమాఫీ కాలేదని, ఆ నిధులు రిటర్న్ వెళ్ళాయని అన్నారు. దీని పై పూర్తి స్థాయిలో నివేదిక అందించాలని, ప్రభుత్వ ఉన్నతాధికారులతో చర్చించి ఆ నిధులు మళ్ళీ వచ్చేలా చేయాలని అన్నారు. ఆధార్ తప్పులు, ఇతర సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ జరగని ఖాతాల సమస్యలు పరిష్కరించి సదరు రైతులకు కూడా రుణమాఫీ అందేలా చూడాలని అన్నారు. వ్యవసాయ టర్మ్ రుణాల పంపిణీకి నిర్దేశించిన లక్ష్యంలో 79శాతం చేరుకున్నాం అని, ఇదే దిశగా మిగిలిన లక్ష్యం సైతం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని అన్నారు. ఎంఎస్ఎంఈలకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1164 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా 650 కోట్ల రుణం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి బ్యాంకు బ్రాంచి నుంచి కనీసం 5 వ్యాపార యూనిట్ల గ్రౌండిరగ్‌కు చర్యలు చేపట్టాలని, అర్హులైన యువతకు రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జనవరి 27 నాటికి 4 వేల 559 స్వశక్తి సంఘాలకు 386 కోట్ల 99 లక్షలు, మెప్మా కింద 411 సంఘాలకు 49 కోట్ల 34 లక్షల బ్యాంకు రుణాలు అందించామని అధికారులు తెలిపారు. స్వశక్తి సంఘాలకు నిర్దేశించుకున్న లక్ష్యంలో 80 శాతం మాత్రమే పూర్తి కావడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. మహిళా సంఘాల రుణాలలో ఎన్‌పిఎ ప్రస్తుతం 1.34 శాతం ఉందని దీనిని మరింత తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు వివిధ పథకాల క్రింద యువతకు రుణాలు అందించాలని, స్టాండ్ అప్ ఇండియా క్రిం ద డిసెంబర్ చివరి నాటికి 20 యూనిట్లకు 3 కోట్ల 62 లక్షల, ముద్రా రుణాల కిం ద 20 వేల 417 మంది లబ్ధిదారులకు 156 కోట్ల 94 లక్షల రుణాలు అందించామని తెలిపారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద ప్రస్తుత సంవత్సరంలో 3 కోట్ల 32 లక్షల విలువగల 64 యూనిట్లను గ్రౌండ్ చేయడం జరిగిందని తెలిపారు. యువతకు ఉపాధి అందించే విషయంలో అధికారులు చొరవ చూపాలని , ఈ పథకాల పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు. పిఎంఎఫ్ఎంఈను వినియోగిస్తూ ఇందిరా మహిళా శక్తి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, ప్రస్తుతం పెండిరగ్ లో ఉన్న 28 డి.పి.ఆర్ లను పరిశీలించి అర్హులైన యూనిట్ల గ్రౌండిరగ్ చేయాలని, బ్యాంకు మేనేజర్ వద్ద పెండిరగ్లో ఉన్న దరఖాస్తుల పై వెంటనే నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రధానమంత్రి స్వానిధి క్రింద జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వీధి వ్యాపారులకు రుణాలు అందించాలని, రెండవ సారి తీసుకున్న రుణాలు చెల్లించిన ప్రతి వ్యాపారికి మూడవ సారి 50 వేల వరకు రుణం మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. పశుసంవర్థక శాఖ ద్వారా జిల్లాలో 45 మరి అర్హులకు 91 లక్షల రుణం పంపిణీ చేశామని, మత్స్య శాఖ ద్వారా 81 మందికి 2 కోట్ల 54 లక్షల రుణ పంపిణీ జరిగిందని అన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ ఇన్ ఫ్రా, ఎఫ్.పి.ఓ , పశుసంవర్థక వసతుల కల్పన క్రింద కేంద్ర ప్రభుత్వం నాబార్డ్ ద్వారా అమలు చేసే సబ్సిడీ పథకాలపై అవగాహన కల్పిస్తూ అవసరమైన వారు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ 202526 సంవత్సరానికి సంబంధించి వార్షిక ప్రణాళిక బుక్ లెట్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్ లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఈనెలఖరులోగా పనులు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఆస్పత్రిలో చేపట్టిన అభివృద్ధి పనులు ఈనెల ఆఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్ శుక్రవారం రోజున జిల్లా ప్రధాన ఆసుపత్రిలో జరుగుతున్న పలు మరమ్మత్తుల పనులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. జిల్లా ప్రధాన ఆస్పత్రిలో సెప్టిక్ ట్యాంక్, పెయింటింగ్ వర్క్స్ టాయిలెట్ , డ్రైనేజీ వాటర్ ప్లాంట్ పనుల పురోగతిని క్షేత్రస్థాయి లో పరిశీలించారు. అలాగే ప్రధాన ఆస్పత్రిలో ఎమర్జెన్సీ విభాగం , పలు వార్డులను విభాగంలో సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఎమర్జెన్సీ విభాగం పలు వార్డుల్లోని రిజిస్టర్లను రికార్డులను పరిశీలించారు. వంటగది స్టోర్ రూమ్ బియ్యం ముడి సరుకులు కూరగాయలు నాణ్యమైనవి అందించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రధాన ఆస్పత్రిలో జరుగుతున్న సెప్టిక్ ట్యాంక్, కలర్స్ డ్రైనేజీ, టాయిలెట్స్ పనుల పురోగతి పరిశీలించడం జరిగిందని. ఈ నెల చివరి వరకు పనులను వేగవంతంగా చేస్తూ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట, ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్, చిరంజీవి ఆర్ఎంఓ, సుమన్, ఆస్పత్రి సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మీ సేవలను మిగతా వారికి స్ఫూర్తిదాయకం

**పదవి విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించి జ్ఞాపిక అందజేసిన జిల్లా ఎస్పీ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



పోలీస్ శాఖ చేసిన మీ సేవలు మిగతా వారికి స్ఫూర్తిదాయకం అని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం రోజున జిల్లాలో విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన సూపరింటెండెంట్ కళాధర్,ఏఎస్ఐ కిషన్ రావు, హెడ్ కానిస్టేబుల్ సాంబాశివరావు లను వారి కుటుంబ సభ్యుల సమక్షంలో సన్మానించి జ్ఞాపిక జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పోలీస్ శాఖలో మీరు అందించిన సేవలు మిగతా వారికి స్ఫూర్తిదాయకం అని,ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి తెలియజేశారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాధర్ కుటుంబ సభ్యులు,కిషన్ రావు కుటుంబ సభ్యులు, సాంబాశివరావు కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## రెస్టారెంట్లపై అధికారుల కొరడా!

**- పరిశుభ్రత లోపించిన వైనం**
**- తనిఖీ చేసి పట్టుకున్న అధికారులు**
**- వైష్ణవి మెస్ అండ్ రెస్టారెంట్ కు 10,000 జరిమానా**

గోదావరిఖని ,ప్రభాతవార్త:

రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న రెస్టారెంట్లపై స్థానిక అధికారులు కొరడా ఝులిపించారు. వాటిపై దాడి చేసి నాణ్యత లోపాలను కనుగొన్నారు. తనిఖీలు చేసిన ప్రతిసారి ఆహార నాణ్యత లోపాలతో బట్టబయలవుతూ ప్రజల ఆరోగ్యాలతో రెస్టారెంట్ యాజమాన్యం చెలగాటమాడుతుంది. గతంలోనూ తనిఖీలు నిర్వహించిన పలు సందర్భాల్లో కూడా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా అపరిశుభ్రత ఆహార పదార్థాలతో పట్టుబడిన సమయంలో అధికారులు రెస్టారెంట్ యాజమాన్యానికి జరిమాన విధించి వదిలిపెట్టారు. అయినా సదరు రెస్టారెంట్ యాజమాన్యం తీరు మార్చుకోకుండా అదే పద్ధతిని కొనసాగిస్తూ మరోసారి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా అధికారులకు దొరికిన వైష్ణవి రెస్టారెంట్ పై పలు రకాల ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళ్తే... పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్, రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ ఎఫ్.ఏసీ జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు ప్రజా ఆరోగ్య విభాగం అధికారులు గోదావరిఖని ఐబీ కాలనీలోని వైష్ణవి ఫ్యామిలీ రెస్టారెంట్ లో తనిఖీలు నిర్వహించారు. ఎటువంటి నాణ్యత ప్రమాణాలు పాటించని అపరిశుభ్రత ఆహార పదార్థాలను గుర్తించి రెస్టారెంట్ యాజమాన్యానికి పదివేల రూపాయల జరిమానాలను విధించారు. గతంలోనూ తనిఖీలు చేసిన సమయంలో అపరిశుభ్రత ఆహార పదార్థాలతో దొరికి జరిమానాలు చెల్లించిన సందర్భాలు ఉన్నాయి. నిర్లక్ష్యంగా ప్రజా ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న వైష్ణవి ఫ్యామిలీ రెస్టారెంట్ పై జరిమానాలతో సరిపెట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ తనిఖీలలో రామగుండం నగర పాలక సంస్థ హెల్త్ అసిస్టెంట్ కిరణ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, సిబ్బంది శ్రీకాంత్, శ్రావణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు



# విద్యరంగ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

**ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్రులకు బాసటగా ఉంటామొదటి ప్రాధాన్యత**

**ఓటు వేసి గెలిపించండి**

**కరీంనగర్ జిల్లా కేంద్రంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం**

*కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త*

:రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే ప్రైవేటు విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల మంజూరుకు కృషి చేస్తానని కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా వి.నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు..శుక్రవారం కరీంనగర్ జిల్లాకేంద్రంలో పలువురు పట్టబద్రులను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు పలకాలని కోరారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ నిరుద్యోగపట్టభద్రులకు బాసటగా నిలిచేందుకే ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని వెల్లడించారు.. అల్ఫోర్స్ విద్యాసంస్థల యజమానిగా నేను ఎంతో మంది విద్యార్థులను విద్యావంతులుగా తయారు చేశాను అనిఅన్నారు..రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రంధాలయాల్లో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగుల సౌకర్యార్థం ప్రభుత్వం పక్షాన మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.. పట్టభద్రుల సంక్షేమానికి , ఉద్యోగ నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి ఒక విద్యావేత్తగా నిస్వార్థంగా సేవ చేయడానికి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు..తనను భారీ మెజారిటీతో గెలిపించాలనికోరారు . ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న హెల్త్ కార్డు తో పాటు మినిమం బేసిక్స్ సాలరీ అమలుకు కృషి చేస్తానని తెలిపారు.. ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాలల యజమాన్యాలు నిధులు విడుదల కాక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారి సమస్యల పరిష్కారానికి ఒక పెద్దన్నలానిధుల విడుదలకు సహకరిస్తానని వెల్లడించారు..నిరుద్యోగుల సమస్యల నిర్మూలించేందుకు ఒక సదుద్దేశంతో పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు..తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.. నిరుద్యోగ యువతకు అండగా ఉంటూ ఉద్యోగ రూపకల్పనలో భాగస్వామ్యం అవుతూ ఒక పెద్దన్న పాత్ర పోషిస్తానని అన్నారు.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ ను అమలు చేసే విధంగాకృషి చేస్తానని పేర్కొన్నారు .. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు అల్ఫోర్స్ ఆధ్వర్యంలో వివన్ ఈ క్లాసెస్ ద్వారా ఆన్ లైన్ లో వీడియో క్లాసెస్ , టెస్ట్ పేపర్లు,స్టడీ మెటీరియల్ ను అందచేయడం జరుగుతుందన్నారు.ఈ యాప్ ను డౌన్ లోడ్ కోసం క్యూ ఆర్ కోడ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి నిరుద్యోగ యువత ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు ...రానున్న రోజుల్లో గ్రంధాలయాల్లో,బీసీ స్టడీ సర్కిల్ లో తన వంతుగా మరిన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తానని తెలిపారు.. ఎమ్మెల్సీగా గెలిచినా తరువాత నిరుద్యోగ యువత కోసం ప్రతి జిల్లా కేంద్రంలో వివన్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తానని తెలిపారు..రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.. .



## జర్నలిస్టుల సమస్యలనుపరిష్కరించాలి

### టియుడబ్ల్యూజే మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

### కొరిమి వెంకటస్వామి

*శంకరపట్నం, ప్రభాతవార్త*

జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( టి యు డబ్ల్యు జె) మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు. సామాజిక కార్యకర్త కొరిమి వెంకటస్వామి డిమాండ్ చేశారు శంకరపట్నం లో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పిన ఎన్నికల ముందు వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం పూర్తి అయినప్పటికీ సమస్యను పరిష్కరించలేదని ఆయన అన్నారు హుజురాబాద్ జగిత్యాల తదితర ప్రాంతాల నుంచి జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం ఆందోళన చేపట్టినారని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఇళ్ల స్థలాలు వెంటనే మంజూరు చేయాలని ఆయన అన్నారు ఇళ్ల స్థలాలు లేక బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలయాపన చేసిందని ఆయన ఆరోపించారు జర్నలిస్టులు 50 శాతం రాయితీ చొప్పున రైల్వే పాసులు అమలు అయదని ఆయన చెప్పారు



కరోనాకు ముందు ఈ రాయితీ కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసిందని ఆయన విమర్శించారు రాయితీని 50 నుంచి 100 శాతానికి పెంచి కుటుంబ సభ్యులకు రైల్వే పాసులు వర్తింప చేయాలని ఆయన తెలిపారు కేంద్ర ప్రభుత్వం ఈ రైల్వే పాసు విధానాన్ని ప్రవేశపెట్టాలని ఆయన కోరారు బస్సు పాసులు 75 రాయితీతో ప్రస్తుతం రాష్ట్రంలో బస్సు పాసులు అమల్లో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు ఈ రాయితీ సరిగా అమలు జరగడం లేదని ఆయన ఆరోపించారు డిజిల్ సెస్స్ టోల్గేట్ ఫీజు కూడా జర్నలిస్టులపైనే రుద్దుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు దినితో 40 వరకు మన మీదే భారం పడుతుందని ఆయన తెలిపారు పూర్తిస్థాయిలో రాయితీని వర్తింపచేయాలని కుటుంబ సభ్యులకు కూడా వర్తింపచేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశవైపు ఆలోచించాలని వెంకటస్వామి కోరారు

## విద్యార్థులు నిరంతరం నేర్చుకుంటూ ముందుకుసాగాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్,ప్రభాతవార్త:*

విద్యార్థులు నిరంతరం క్రమశిక్షణతో నేర్చుకుంటూ తమకంటూ ఒక బ్రాండ్ సృష్టించుకునేలా ముందుకు సాగాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సప్తగిరి కాలనీ జడ్పీ ఉన్నత పాఠశాలలో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ నిర్వాహకులు 8 కంప్యూటర్లతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్కారు బడుల్లో చదివి విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు సాంకేతిక అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. మన ఆర్థిక నేపథ్యాలు ఎలా ఉన్నా.. చదువును నమ్ముకుని ముందుకు సాగితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ అశోక్, హెచ్ఎం రాజేందర్, ఫౌండేషన్ సభ్యులు సూర్య, పాల్గొన్నారు.






## సేవలతోనే ఉద్యోగికి గుర్తింపు సీఈ సుధాకర్ రెడ్డి..

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

తాను చేసిన సేవలతోనే గుర్తింపు వస్తుందని కాళేశ్వరం సీఈ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఇరిగేషన్ సర్కిల్ కరీంనగర్ సూపరింటెండెంట్ పత్రి గురువారెడ్డి ఉద్యోగ విరమణ శుక్రవారం జరగ్గా, కార్యక్రమానికి ఆయన



హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఉద్యోగికి విరమణ తప్పనిసరని గుర్తు చేశారు. తన ఉద్యోగకాలంలో చేసిన మంచి పనులే అతనికి గుర్తింపునిస్తాయనీ, గురువారెడ్డి సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. కార్యాలయ గురువారెడ్డిని తోటి ఉద్యోగులు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. డిప్యూటీ ఎస్ఈ వెంకటయ్య, ఈఈ నూనె శ్రీధర్, డీసీ దస్తగిరి, టీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంగెం లక్ష్మణ్ రావు, తిమ్మాపూర్ యూనిట్ అధ్యక్షుడు పోలు కిషన్, సంఘం సభ్యులు మామిడి రమేష్, గంగారపు రమేష్, రాగి శ్రీనివాస్, ధనలక్ష్మి, అశోక్ రెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎం జీవన్ రెడ్డి పై కలెక్టర్ కు ఫిర్యాదు..

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మానకొండూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం జీవన్ రెడ్డి పై స్వవెంజర్ కొండ్ర కనకయ్య శనివారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గత కొద్ది మాసాలుగా బాత్రూములు, మరుగుదొడ్లు శుభ్రం చేయడానికి చీపుర్లు, చెత్తబుట్టలు, ఫినాయిల్ వంటి పరికరాలు ఇవ్వాలని పాఠశాల హెచ్ఎం జీవన్ రెడ్డిని అడుగగా ఇంటి వద్ద నుండే తీసుకురావాలని పాఠశాలను శుభ్రం చేయాలని, మీలాంటి దళితులకు ఇలాంటి పనులు తప్ప ఇంకేం పనులు వస్తాయి అంటూ కులం పేరుతో దూషిస్తూన్నాడని తనను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కలెక్టర్ కు ఫిర్యాదు చేసారు. అంతేకాకుండా తన భార్య లక్ష్మి మధ్యాహ్న భోజనం వంటకాన్ని దళితులు వండకూడదని పిల్లల తల్లిదండ్రులను పాఠశాలకు పిలిపించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. హెచ్ఎంపై జిల్లా అధికారులు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల మొదటి సెమ్ ఫలితాలు విడుదల

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ న్యూఢిల్లీ నుండి స్వయం ప్రతిపత్తి హోదా పొందిన అనంతరం మొదటిసారి నిర్వహించిన బిఏ ,బీకాం, బీఎస్సీ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ ఫలితాలను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి వరలక్ష్మి శుక్రవారం విడుదల చేశారు. మొత్తం 812 మంది విద్యార్థినిలు పరీక్షలు రాయగా అందులో 481 మంది విద్యార్థినిలు ఉత్తీర్ణత సాధించారన్నారు.కళాశాల ఉత్తీర్ణత శాతం 59.24 గా ఉండగా అందులో బిఏ 47.74, బికాం 70.25, బిఎస్సి లైఫ్ సైన్సెస్ 48.46, బిఎస్సి ఫిజికల్ సైన్స్ 60.94 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లుగా తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జెవి రాజిరెడ్డి,పరీక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ జి శ్రీనివాస్, సతీష్ ,అకాడమిక్ కోఆర్డినేటర్లు డాక్టర్ ఎన్ మనోజ్ కుమార్ డాక్టర్ రజిని ,కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. పరీక్షల ఫలితాలు కళాశాల వెబ్ సైట్ అందుబాటులో ఉన్నాయన్నారు...



# పారమిత విద్యార్థుల అంతర్జాతీయ టెడ్ ప్రసంగం

**కరీంనగర్ టౌన్,(ప్రభాతవార్త):**

కరీంనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాల టెడ్ ఎడ్ క్లబ్ ప్రసంగాలు తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ లోని వాగేశ్వరీ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో ఘనంగా శుక్రవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి వాగేశ్వరీ విద్యాసంస్థల జనరల్ సెక్రటరీ డా++




జి.శ్రీనివాస్ రెడ్డి, పారమిత విద్యాసంస్థల అధినేత డా++ఇ.ప్రసాద రావు ముఖ్య అతిథులుగా వచ్చి, జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పారమిత పాఠశాల నుండి ఆరుగురు విద్యార్థులు 8 వ తరగతికి చెందిన విద్యార్థులు పి.తను శ్రీ "శరీరక భాష", ఎ.స్నితిక "ఆలోచనలకు ఎప్పటికీ విశ్రాంతి లేదు" , సి.లాలిత్య "సమాచార గోప్యత", సయ్యద్ జక్వాన్ "కృత్రిమ మేధ", 9 వ తరగతికి చెందిన యస్.అక్షయసాయి "నృత్యం సమాజాన్ని ఎలా సానుకూలంగా ప్రభావితం చేస్తుంది", యం.అను శ్రీ "ఎంపిక చేసుకునే కళ" అనే అంశాలపై వారి యొక్క టెడ్ టాక్స్ ని అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో టెడ్ క్యురేటర్ కె. హన్మంతరావు, పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు అనూకర్ రావు, టి.యస్.వి.రమణ, వాగేశ్వరీ విద్యాసంస్థల డైరెక్టర్లు డి.శ్రీనివాస్ రెడ్డి, వి.వినోద్ , సి.హెచ్.ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ సి.హెచ్.శ్రీనివాస్ రావు, వివిధ విభాగాల అధిపతులు, ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్,(ప్రభాతవార్త):**

మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ని ఏఐసీసీ శుక్రవారం ప్రకటించింది.తనను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన కాంగ్రెస్ అధిష్టానంకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు...




AICC PRESS RELEASE

# అంతర్జాతీయ కరాటే పోటీకి సాయి సంతోష్ ఎంపిక

**హుజురాబాద్ టౌన్, (ప్రభాత వార్త):**

ఫిబ్రవరి 1,2 తేదీలలో ముంబాయి లో ప్రియదర్శిని స్పోర్ట్స్ స్టేడియంలో నిర్వహించనున్న అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలకు హుజురాబాద్ బిబిఆర్ కరాటే అకాడమి కి చెందిన విద్యార్థి జూపాక సాయి సంతోష్ ఎంపికైనట్లు బివిఆర్ కరాటే అకాడమి జిల్లా అధ్యక్షులు బ్లాక్ బెల్ట్ భూసారపు బాపురావు తెలిపారు. ఈ పోటీలకు వివిధ దేశాలు, రాష్ట్రాల నుండి ఎంతో మంది కరాటే విద్యార్థులు హాజరు అవుతారని అన్నారు. అంతర్జాతీయ పోటీలకు సాయి సంతోష్ ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.



# మల్లికార్జున ఖర్గే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి

**కమలాపూర్, (ప్రభాత వార్త):**

జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గంగలో స్నానాలు చేస్తే పాపాలు, దరిద్రం పోతదని వక్రీకరిస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని హిందుత్వ వాది, బిజెపి జిల్లా నాయకులు కట్కూరి అశోక్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.



అన్యమతస్తుల తీర్థయాత్రలకు సబ్సిడీలు ఇచ్చినట్టు హిందూ యాత్రలకు ఎలాంటి సబ్సిడీలు లేవు, మా ఆచారాలు, యాత్రల వల్ల ప్రభుత్వాలకు ఎక్కువ మొత్తంలో ఆదాయం సమకూరుతుందని, తిరిగి మళ్లీ ప్రజలందరికి ప్రభుత్వాలు ప్రజలకు ఖర్చు చేస్తున్నాయి. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం మహా కుంభమేళాకు 5500 కోట్లు ఖర్చు చేస్తే కుంభమేళా జరిగే కేవలం 45 రోజులలో రూ. 25 వేల కోట్లు ప్రభుత్వ ఖజానాకు నేరుగా పెద్ద మొత్తంలో ఆదాయం వస్తుందని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. 6 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ కుంభమేళా ద్వారా ఉపాధి దొరుకుతుంది. కుంభమేళా జరిగే ప్రయాగ రాజ్ ప్రాంతంలో ముందస్తుగా అక్కడ జరిగిన పనులకు గాను 45 వేల కుటుంబాలకు పని దొరికి ఉపాధి లభించింది. ఈ విధంగా కొన్ని వేల కుటుంబాలకు ఉపాధి దొరకడం వల్ల పేదరికం తగ్గుతుందని అన్నారు. మల్లికార్జున ఖర్గే బేషరతుగా హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

**వీణవంక, (ప్రభాత వార్త):**

వీణవంక మండల కేంద్రంలోని శివాలయంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా రామిడి శ్రీధర్ మాట్లాడుతూ మా మాత వాసవి ఆత్మ రోజున పేదలకు దుప్పట్లు, తదితర వస్తువులను



ప్రతిసారి దానం చేయడం లో భాగంగా వీణవంక గ్రామంలో నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. వికెవిస్సి జమ్మికుంట మూడు క్లబ్బుల ఆధ్వర్యంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా శ్రీ శివాలయం వీణవంకలో వాసవి మాత అభిషేకం, అర్చన, ఒడి బియ్యం, పారాయణం, అను కార్యక్రమాలు నిర్వహించు కోవడమైనదని, ఇందులో భాగంగా పేదలకు దుప్పట్ల పంపిణీ చేయడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా ఆర్సి అయిత రమాదేవి, జెడ్సీ రామిడి శ్రీధర్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు హరిబాబు, స్వాతి, అయిత శ్రీనివాస్, పున్నం, సాంబమూర్తి, నాగన్న, రమేష్, శ్రీనివాస్, వేణు, రాజు, విజయ లక్ష్మి, రవి, లాస్య, మాధవి, వెంకన్న, విశ్వం వర్క్ సుధాకర్, వాసవి క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.సి.సి బుక్ ఆవిష్కరించిన మాజీ ఎంపీ కెప్టెన్

**హుజురాబాద్ టౌన్ (ప్రభాత వార్త):**

హుజురాబాద్ మండలం సింగాపూర్ లో శుక్రవారం కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్.సి.సి అధికారి, మేజర్ డాక్టర్ రాజేంద్ర కుమార్ కళ్యం రచించిన ఎన్.సి.సి కాడేట్ రాక్నర్ పుస్తకాన్ని శుక్రవారం మాజీ ఎంపి, కిట్స్ చైర్మన్ కెప్టెన్ లక్ష్మి కాంతరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కిట్స్ కాలేజీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే వి. సతీష్ బాబు, డైరెక్టర్, డాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# చెరకు పంటలలో ఉత్తమ యాజమాన్య పద్ధతుల మీద రైతులతో శాస్త్రవేత్తల చర్చా ఘోషి

**బోయినిపల్లి, (ప్రభాత వార్త):**

జిల్లా ఏరువాక కేంద్రం కరీంనగర్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం బోయినిపల్లి మండల కేంద్రంలో చెరకు పంటలలో ఉత్తమ యాజమాన్య పద్ధతుల మీద రైతులతో శాస్త్రవేత్తల చర్చా ఘోష్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ కోఆర్డినేటర్ డా.కె.



మదన్ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తూ ప్రస్తుత రైతులు పంట మార్పిడిలో భాగంగా చెరకు పంటను సాగు చేసుకుంటే లాభమని వివరించారు. తదుపరి ప్రాంతీయ చెరకు, వరి పరిశోధన స్థానం నుండి విచ్చేసిన శాత్రవేత్తలు డా. రాకేష్ చెరకులో ఉన్న మేలైన రకాలు, వాటి గుణ గణాలను వివరిస్తూ చెరకు మొలక, మోడెం తోటల్లో ఆచరించాల్సిన పద్ధతులు, విత్తనోత్పత్తిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. తరువాత డా. కృష్ణ చైతన్య చెరకు పంటలకు అనువైన నేలలు, ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు. తదుపరి డా. సాయి చరణ్ చెరకు పంటలలో వచ్చు పురుగులు, తెగుళ్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ డా.కె. మదన్ మోహన్ రెడ్డి, శాస్త్రవేత్త డా.ఎం. రాజేంద్ర ప్రసాద్, ప్రాంతీయ చెరకు, వరి పరిశోధన స్థానం, రుద్రూరు శాస్త్రవేత్తలు డా. కృష్ణ చైతన్య, డా. రాకేష్, డా. సాయి చరణ్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సహాయ వ్యవసాయ సహ సంచాలకులు రామారావు, మండల వ్యవసాధికారి ప్రణీత, చెరకు సాగు చేసే రైతులు, ఇతర రైతులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం ఎన్నిక

**హుజురాబాద్ టౌన్, (ప్రభాత వార్త):**

హుజురాబాద్ కార్ డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సదానందం, గౌరవ



అధ్యక్షులుగా గందే శ్రీనివాస్, గౌరవ సలహాదారులుగా ప్రతాప శ్రీనివాస్, వెంకటస్వామి, ఉపాధ్యక్షులుగా కొలిపాక సాయిరాం, కొండూరి కిరణ్, కార్యదర్శిగా కందుల స్వామి పటేల్, కోశాధికారులుగా మైస కరుణాకర్, ఆకుల విక్రమ్, కార్యవర్గ సభ్యులుగా కోలే బాబు, తుపాకుల శరత్, ఆకుల తిరుపతి, నాగరాజు, బావు రాజు, చింత శ్రీనివాస్, ఎర్ర వంశీ, మొలుగురి భాస్కర్, సంపత్, సదానందం, దండబోయిన నాగరాజు, గడ్డం విశాల్, పప్పు రాజు, బోడ వెంకటేష్, చిట్టిమల్ల రాజు, శ్యామ్, బంద రమేష్ లను ఎన్నుకున్నట్లు అధ్యక్షులు మైన సదానందం తెలిపారు.

# మహిళలు ఆర్థికంగా బలోపేతం చెందాలి

**నర్సంపేట, జనవరి 31, (ప్రభాతవార్త**

మహిళలు ఆర్థికంగా బలోపేతం చెందినప్పుడే ఆ కుటుంబాలు ఆర్థిక పురోగతి సాధించవచ్చని అడిషనల్ కలెక్టర్ ప్రత్యేకాధికారి రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం పట్టణంలోని శాంతి పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు ముస్కు నీరజ ఆధ్వర్యంలో శాంతి సమాఖ్య భవనంలో జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు సొంతంగా ఆర్థిక వ్యాపార వేత్తలుగా ఎదగాలని, ఒక రకమైన వ్యాపారాలు కాకుండా కొత్తగా ఆలోచించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చేలా వ్యాపారాలు చేపట్టాలని చిన్న చిన్న టీ స్టాల్స్ ప్రజల అభిరుచికి అనుగుణంగా వ్యాపార మెళకువలు నేర్చుకొని వ్యాపారం ప్రారంభించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్స్, టీస్టాల్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు.